

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 10-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 195 రూ॥ 6.00

రేవంత్ వ్యూహం..తెలంగాణకు సువర్ణావకాశం

INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

7 డిసెంబర్ గ్లోబల్ సమ్మిట్‌తో రేసులో నిలిచిన తెలంగాణ!



చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888







ప్రపంచ ఆర్థిక కుదుపుల వేళ.. 'ఇన్వెస్ట్ తెలంగాణ' వ్యూహాత్మక అడుగు!

- అంతర్జాతీయ సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటున్న రాష్ట్రం
- 'భారత్ ఫ్యూచర్ సిటీ' వేదికగా డిసెంబర్ సమ్మిట్
- గ్లోబల్ మార్కెట్లలో 'ఏఐ' కలకలం
- భారత్‌కు పెట్టుబడుల వరం!
- దలాల్ స్ట్రీట్ వైపు మళ్లుతున్న 115 బిలియన్ డాలర్ల విదేశీ నిధులు
- చైనాలో రూ.329 లక్షల కోట్ల ఆవిరి
- టెక్ రంగాల ఒడిదుడుకులతో రిస్క్ లేని రంగాల వైపు గ్లోబల్ ఇన్వెస్టర్ల చూపు
- కస్టోడియన్‌గా భరోసా ఇస్తున్న తెలంగాణ
- ఏఐ పుణ్యమాని మారిన ప్రపంచ ఆర్థిక చిత్రపటం

హైదరాబాద్, నేటిధాత్రి:

బలవంతుడితో ఎంతైనా పోరాడవచ్చు. అదృష్టవంతుడితో పోరాడి గెలవడం సాధ్యం కాదన్నది సామెత! రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆహ్వానించేందుకు రేవంత్ ప్రభుత్వం డిసెంబర్ 7 నుంచి 9వ తేదీవరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026 నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమ్మిట్ సందర్భంగా రాష్ట్రం పెట్టుబడుల పరంగా జాక్‌పాట్ కొట్టే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

అంతర్జాతీయంగా టెక్ మార్కెట్లు ఒక్కసారి కుదుపులకు లోనుకావడంతో, భయపడిన మదుపర్లు సురక్షితమైన భారత్‌లోకి తమ పెట్టుబడులను తరలిస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు రాష్ట్రానికి వరంగా మారబోతున్నది. ఇది రేవంత్ ప్రభుత్వానికి అందివచ్చిన అవకాశంగా చెప్పవచ్చు. మౌలిక సదుపాయాల పరంగా హైదరాబాద్, బెంగళూరుకు ప్రత్యామ్నాయంగా ఎదిగిన నేపథ్యంలో గ్లోబల్ ఇన్వెస్టర్ల చూపు తెలంగాణవైపు మళ్లే అవకాశాలు బలంగా వున్నాయి. అదెట్లాగో చూద్దాం.

కర్ణాటక తరహాలోనే తెలంగాణకు కూడా రాబోయే రోజుల్లో అతిపెద్ద మొత్తంలో అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చే బలమైన అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజాలు (ఏఐ బబుల్ భయాల వల్ల) అమెరికా, చైనా మార్కెట్ల నుండి సురక్షితమైన ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నాయి. ఈ తరుణంలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక 'భారత్ ఫ్యూచర్ సిటీ' లో నిర్వహించబోతున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' రాష్ట్ర ఆర్థికచిత్రపటాన్ని మార్చే ఒక కీలక మైలురాయిగా నిలవబోతోంది. పెద్దమొత్తంలో పెట్టుబడులను ఆ కర్షించే సామర్థ్యం తెలంగాణకు వుంది. ఎందుకంటే రాష్ట్రం ఇప్పటికే పెట్టుబడుల ఆకర్షణలో తన సత్తా చాటింది. గత ఇన్వెస్టర్స్ సమిట్ ద్వారానే రాష్ట్రం సుమారు 69 బిలియన్ డాలర్ల (రూ. 5.75 లక్షల కోట్లు) పెట్టుబడి ప్రతిపాదనలను, 75కు పైగా వ్యూహాత్మక ఒప్పందాలను సాధించింది. ఈసారి నిర్వహించబోయే సదస్సు ఆ వేగాన్ని మరింత పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్" విజన్‌తో ముందుకు వెళ్తోంది. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి వి3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. 2047 నాటికి భా రతదేశం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగే క్రమంలో, దేశ జీడీపీలో 10% వాటాను తెలంగాణ నుండే అందించాలని రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. గ్లోబల్ మార్కెట్లలో ఐటీ ఒడిదుడుకులున్నప్పటికీ, తెలంగాణ కేవలం ఐటీపైనే కాకుండా బహుముఖ రంగాలపై దృష్టి సారించింది. భారతదేశపు మొత్తం ఫార్మా ఉత్పాదకతలో తెలంగాణ వాటా దాదాపు 40%. సదస్సులో దీని కోసం ప్రత్యేక పెవిలియన్లు ఏర్పాటు చేస్తున్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించడానికి 'రక్షా ఎక్స్ పో' ను ఈ సదస్సులోనే భారీగా నిర్వహిస్తున్నారు. ఫ్యాబ్ సిటీ ద్వారా అంతర్జాతీయ చిప్ తయారీ సంస్థలను ఆకర్షించే మౌలిక వసతులు ఇక్కడ సిద్ధంగా ఉన్నాయి. యానిమేషన్, గేమింగ్ రం గాల కోసం ప్రత్యేకంగా 'ఇండియా జాయ్ 2026'ను ఈ వేదికపై ప్రదర్శిస్తున్నారు. కర్ణాటకకు బెంగళూరు ఎలాగో, తెలంగాణకు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు ఉన్న హైదరాబాద్ అతిపెద్ద ప్లస్ పాయింట్. పరిశ్రమల స్థాపనకు కేవలం 15 రోజుల్లోనే చట్టబద్ధమైన అనుమతులు ఇచ్చే టీజీ-ఐపాస్ వ్యవస్థ తెలంగాణలో ఉంది. స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో దేశంలోనే 2వ స్థానంలో నిలిచిన తెలంగాణలో టీహబ్, టీ-వర్క్స్ మరియు వుయ్ హబ్ వంటి బలమైన వ్యవస్థలు ఉన్నాయి. దాదాపు 30 వేల ఎకరాలలో నెట్-జీరో (కార్బన్ రహిత) స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలోనే గ్లోబల్ సమిట్ జరుగుతుండటం ఇన్వెస్టర్లలో సెంటిమెంట్‌ను పెంచుతోంది. కర్ణాటక పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్ రంగాల్లో వి115 బిలియన్ల ప్రతిపాదనలతో దూసుకుపోతుండగా, తెలంగాణ తన భౌగోళిక లకేషన్, విస్తారమైన ల్యాండ్ బ్యాంక్, మరియు పటిష్టమైన ఫార్మా-డిఫెన్స్ ఎకోసిస్టమ్ ద్వారా గ్లోబల్ ఇన్వెస్టర్లకు మరింత లాభదాయకమైన ప్రత్యామ్నాయంగా మారుతోంది. డిసెంబర్‌లో జరగబోయే ఈ సదస్సుకు 44కు పైగా దేశాల నుండి 2,500 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, దౌత్యవేత్తలు మరియు గ్లోబల్ సీఈఓలు హాజరవుతుండటంతో, కర్ణాటక తరహాలోనే తెలంగాణ కూడా రాబోయే రోజుల్లో వందల బిలియన్ డాలర్ల మెగా పెట్టుబడి ఒప్పందాలను సొంతం చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

పూర్తి వార్త 12లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

22ND ANNIVERSARY వసంతాల ఆవిర్భావం 2004-2026

నేటి ధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 10-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 195 రూ॥ 6.00

Revanth's Strategy: A Golden Opportunity for Telangana

INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

RAKSHA EXPO 2026 | CLIMATE CHANGE CONCLAVE | IndiaJoy 2026 | START UP SHOWCASE

Product Exhibitions | Policy Conclave | Fireside Sessions | Telangana Culture, Heritage and Food



చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888





Amidst global economic turbulence, 'Invest Telangana' makes a strategic move!

- The state is transforming international challenges into opportunities.
- 'Bharat Future City' to host a summit in December.
- 'AI' creates a stir in global markets.
- A windfall of investments for India!
- $115 billion in foreign funds shifting toward Dalal Street.
- China faces a massive economic setback of Rs 329 lakh crore.
- Global investors, wary of volatility in the tech sector, are turning toward safer, more stable sectors.
- Telangana emerges as a reliable partner and custodian for investments.
- The global economic landscape is being reshaped by the rise of AI.
- With its December global summit, Telangana positions itself at the forefront of the race!

Hyderabad , NetiDhathri :

There is a saying: one might fight against a powerful person, but it is impossible to win against someone who is favored by luck! It is well known that the Revanth-led government is organizing the 'Invest Telangana Global Summit 2026' from December 7th to 9th to attract investments into the state. There is a strong possibility that the state could hit the jackpot in terms of investments through this summit. With international tech markets experiencing sudden volatility, cautious investors are shifting their capital toward the safer environment of India. The investment summit—to be held in the 'Future City'—comes at an opportune moment and could prove to be a major boon for the state; it is a golden opportunity for the Revanth government. Given that Hyderabad has emerged as a viable alternative to Bengaluru in terms of infrastructure, there is a strong likelihood that global investors will turn their attention toward Telangana. Let us examine how this might unfold.

Much like Karnataka, Telangana has a strong potential to attract significant international investments in the coming days. Currently, global tech giants—driven by concerns over an 'AI bubble'—are looking beyond the US and Chinese markets for safer alternatives. In this context, the 'Invest Telangana Global Summit 2026,' scheduled for December 7, 8, and 9 at the prestigious 'Bharat Future City' in Hyderabad, is set to become a pivotal milestone that could reshape the state's economic landscape. Telangana possesses the capacity to attract large-scale investments, having already proven its mettle in drawing capital. Through the previous Investors Summit, the state secured investment proposals worth approximately $69 billion (₹ 5.75 lakh crore) and entered into over 75 strategic agreements. Plans are now in place for the upcoming summit to further accelerate this momentum. Under the leadership of Chief Minister A. Revanth Reddy, the state government is moving forward with a "Telangana Rising" vision. The government's primary objective is to transform Telangana into a $1 trillion economy by 2034 and a $3 trillion economy by 2047. As India aims to become a $30 trillion economy by 2047, a roadmap has been prepared for Telangana to contribute a 10% share to the nation's GDP. Despite fluctuations in the IT sector within global markets, Telangana has diversified its focus beyond just IT. Notably, Telangana accounts for nearly 40% of India's total pharmaceutical production; dedicated pavilions for this sector are being set up at the summit. A large-scale 'Raksha Expo' (Defense Expo) is being organized as part of this summit to attract global investors. Through 'Fab City,' the necessary infrastructure is already in place to draw international chip manufacturing companies. Additionally, 'IndiaJoy 2026'—an event dedicated to the animation and gaming sectors—is being showcased on this platform. Just as Bengaluru serves as a key asset for Karnataka, Hyderabad—with its world-class infrastructure—acts as a major advantage for Telangana. The state also features the 'TG-iPASS' system, which grants statutory clearances for setting up industries in just 15 days. Telangana, which ranks second in the country for fostering startups, boasts robust ecosystems such as T-Hub, T-Works, and WE-Hub. The fact that this global summit is taking place in a region currently being developed into a 30,000-acre 'net-zero' (carbon-neutral) smart city is further boosting investor sentiment. While Karnataka is surging ahead with $115 billion in proposals across the renewable energy and automotive sectors, Telangana is emerging as an increasingly lucrative alternative for global investors, thanks to its strategic geographical location, vast land banks, and a strong ecosystem for the pharmaceutical and defense industries. The summit, scheduled for December, is set to host over 2,500 international delegates and diplomats from more than 44 countries. With global CEOs in attendance, it is becoming increasingly clear that, much like Karnataka, Telangana also stands a strong chance of securing mega-investment deals worth hundreds of billions of dollars in the near future.

Why such optimism?

Major international financial institutions estimate that approximately $115 billion (about ₹ 9.6 lakh crore) in foreign investment could flow into the Indian stock markets in the coming days. At a time when IT companies in the United States are facing market volatility—amid concerns over an "AI bubble"—global brokerage



నేటిధాత్రి

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

నిజాన్ని నిర్భయంగా రాస్తాం నిక్కచ్చిగా రాస్తాం

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 10-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 195 రూ॥ 6.00





భీఫి ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

మీడియాను బెదిరిద్దాం.. ప్రభుత్వాన్ని ఎదిరిద్దాం!?

ఆఖరుకు సీఎం నైనా ఎదిరిద్దాం.. మిల్లర్ల సత్తా చూపిద్దాం?

“నేటిధాత్రి ” లాంటి పత్రికల మీద కేసులేద్దాం?

- వార్తలు రాయకుండా ఇంజక్షన్ ఆర్డర్లు తెచ్చుకుందాం?
- మితి మీరుతున్న మిల్లర్ల ఆలోచనలు?
- రహస్య సమావేశాలు నిర్వహిస్తూ మిల్లర్లు సాగిస్తున్న సమాలోచనలు?
- తప్పులు చేశామన్న భావన మిలర్లకు లేదు?
- ప్రభుత్వ సొమ్ము తిన్నామన్న పశ్చాతాపం ఎవరిలోనూ లేదు?
- ముందు మీడియా నోరు మూయిద్దాం?
- మీడియా మీద కేసులు పెడదాం...ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేద్దాం?
- అధికారులను మేనేజ్ చేసుకుందాం..దాడులు జరక్కుండా చూసుకుందాం?
- మిల్లర్లు లేకపోతే ప్రజలకు మింగడానికి ముద్ద కూడా దొరకదు?
- ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం సాగదు?
- మిల్లర్ల సత్తా చూపిద్దాం..ఐక్యంగా సాగుదాం!?
- మిలర్లంతా ఏకమై ప్రభుత్వానికే ఎసరు పెడదాం?
- నిరంతరం మిల్లర్ల మీద వార్తలు రాస్తున్న పత్రికల మీద కోర్టు కెక్కుదాం?
- నాలుగు రోజులాగితే నాయకులు మన దగ్గరికే వస్తారు?
- మిల్లర్ల సహకారం లేకుండా రాజకీయాలు ఎలా చేస్తారో చూద్దాం?
- కొంత మంది అధికారుల ప్రోత్సాహం కూడా మిల్లర్లకు ఉన్నట్టు సమాచారం?
- హైదరాబాద్ నుంచి వచ్చే అధికారులు ఎప్పటికీ వచ్చి దాడులు చేయలేరు?
- స్థానిక అధికారులను కాదని హైదరాబాద్ నుంచి వచ్చి చేసేదేమీ లేదు?
- మేమున్నామంటూ మిల్లర్ల కు భరోసా ఇస్తున్న అధికారులు?

హైదరాబాద్, నేటిధాత్రి:

సహజంగా సమాజంలో అన్యాయమైన వాళ్లు ఆవేదన చెందుతుంటారు. ఆందోళన వ్యక్తం చేస్తుంటారు. నిరసనలు చేస్తుంటారు. కాని అన్యాయం చేసిన వాళ్లే ఇవన్నీ చేస్తే ఏమంటారు? అన్యాయానికి పాల్పడిన వాళ్లే ప్రశ్నిస్తుంటే ఏం చేయాలంటారు? సరిగ్గా ఇలాంటి పనే తెలంగాణలో కొంత మంది అన్యాయానికి పాల్పడిన మిల్లర్లు చేస్తున్నారు. దొంగే దొంగ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వాళ్లు చేసిన అన్యాయాలు, ఆక్రమాలు, దందాలు బైటకు వస్తుండడంతో మధనపడుతున్నారు. చేసిన తప్పులు వెలుగులోకి వస్తుండడంతో ఏదో తమ సొమ్మే పోతుందన్నట్లు గాయిగాయి చేస్తున్నారు. పదేళ్ల నుంచి తింటున్నారు. అడ్డూ అదుపు లేకుండా తింటూనే వున్నారు. ఒక్కసారి ఏం తింటున్నారని ప్రభుత్వం దృష్టిసారించడంతో గాయి గత్తర చేస్తున్నారు. ఏం తిన్నారనే వరకు వస్తేనే ఇంత హడావుడి చేస్తే ఎంత తిన్నారన్నదానిపై పూర్తి లెక్కలు బైటకు తీస్తారో ఏమో అని ఆగమాగమయ్యే సమయంలో అత్తమీద కోపం దుత్తమీద తీయాలని చూస్తున్నారు కొంత మంది అక్రమ మిల్లర్లు? ముందు మీడియాను బెదిరిద్దాం? వరుస కథనాలు రాస్తున్న నేటిధాత్రి వంటి పత్రికల మీద కోర్టులో కేసులు నమోదు చేద్దాం? లేకుంటే నేటిధాత్రి లాంటి పత్రికలు వార్తలురాయడం ఆపవు. మిల్లర్ల వ్యవహారంలో జరిగే ప్రతి చిన్న అక్రమాన్ని కూడా భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు? వార్తల మీద వార్తలు రాస్తున్నారు. ప్రభుత్వానికి లేనిపోని సలహాలు ఇస్తున్నారు. దోపిడీ మీద లెక్కలేసి మరీ బైటకు తీస్తున్నారు. ఇప్పటి వరకు ఎంత దోపిడీ జరిగిందేనేదాని మీద పూర్తి స్థాయి లెక్కలను ఎప్పటికప్పుడు బైట పెడుతున్నారు. మిల్లింగుల్లో చీమ చిటుక్కు మన్నా బండారం నేటిధాత్రి బైట పెడుతూ వస్తోంది. అందువల్ల నేటిధాత్రిని ముందు బద్నాం చేయాలి? అభాసు పాలు చేయాలి. నేటిధాత్రి మిల్లర్ల నుంచి వసూలుకు పాల్పడుతుందని అబద్దం ప్రచారం చేయాలి. కోర్టును ఆశ్రయించాలి. ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకోవాలి. అప్పుడు తప్ప నేటిధాత్రి లాంటి పత్రికలు వార్తలు రాయడం ఆపవు. కోర్టు ఆదేశాలు జారీ చేస్తే వార్తలు రాసే అవకాశం వుండదు. అప్పుడు ఏం చేసినా, ప్రశ్నించేవాళ్లుండరు. వార్తలు రాసే వాళ్లు కనిపించరు. నేటిధాత్రిని భయపెట్టిస్తే,మిగతా మిడియా కూడా సైలెంట్ అయిపోతుందన్న ఆలోచనలు కొంత మంది మిల్లర్లు చేస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. అవసరమైతే భౌతిక దాడులకు కూడా దిగుదామనే కుట్రలు నేటిధాత్రి మీద మితి మీరిన ఆలోచనలు కొంత మంది చేస్తున్నట్లు కూడా సమాచారం. కేవలం మీడియాలో వార్తలు రాకుండా ఏం చేద్దామనే చర్చలు సాగించడానికే కొంత మంది అక్రమ మిల్లర్లు గత కొంత కాలంగా రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ముందు ఎలాగైనా మీడియా నోరు మూయించాలని ఆ తర్వాత ప్రభుత్వాన్ని కూడా ఎదిరిద్దామని, బెదిరిద్దామని అక్రమ మిల్లర్లు అనుకుంటున్న సమాచారం. ఈ రేవంత్ సర్కారు వుండేది మహాఅయితే మరో రెండు సంవత్సరాలు. ఒక వేళ రేవంత్ సర్కారు ఇలాగే మిల్లుల మీద దాడులు నిర్వహిస్తూ వెళ్లిన స్థానిక అధికారులు సహకారం పూర్తి స్థాయిలో లేకపోతే వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తే, ఎన్నికల సమయం వస్తుంది? జిల్లా స్థాయి ఉద్యోగులు చాల వరకు అక్రమ మిల్లర్లకు పూర్తి స్థాయిలో సహకారాలు అందిస్తున్న సంగతి తెలియంది కాదు!! తప్పులు చేశామన్న భావన అక్రమ మిల్లర్లలో ఏ ఒక్కరిలో లేదు. అక్రమాలు చేసి, ప్రభుత్వాన్ని ముంచామన్న పశ్చాత్తాపం అసలే లేదు. అన్యాయంగా ప్రభుత్వం ఇచ్చిన వడ్లు అమ్ముకున్నామని గాని, బియ్యం అమ్ముకున్నామన్న బాధ గాని వారిలో లేదు. అదేదో ఇష్టారాజ్యంగా తింటుంటే మీడియా నోరు కొడుతుంది? ప్రభుత్వం అడ్డు పడుతుంది? అనే దోరణిలో మిల్లర్లు వున్నట్లు అనిపిస్తోంది. అందువల్ల ముందు మీడియా మీద కేసులు నమోదు చేయిద్దాం..తర్వాత ప్రభుత్వాన్ని అవసరమైతే బ్లాక్ మెయిల్ చేద్దామని అక్రమ మిల్లర్లు అనుకుంటున్నారని సమచారం. మిల్లర్లు లేకపోతే ప్రజలు మింగడానికి మెతుకు కూడా వుండదన్న సంగతి ప్రభుత్వానికి తెలిసొచ్చేలా నిరసన చేపడదామని మిల్లర్లు అనుకుంటున్నారట. మిల్లర్లను ఇలాగే రేవంత్ సర్కారు దాడులు చేస్తూపోతే, మిల్లర్లు తల్చుకుంటే సన్న బియ్యం పధకం కూడా ముందుకు సాగకుండా చేస్తామని పరోక్షంగా మిల్లర్లు రహస్య సమావేశాల్లో అనుకుంటున్నారట? మిల్లర్లమంతా ఐక్యంగా సాగుదాం...తమ సత్తా చూపిద్దాం. ప్రభుత్వానికి మిల్లర్ల సత్తా ఏమిటో చూపిద్దాం..మిల్లర్లను వేదిస్తే పరిస్థితి ఎలా వుంటుందో చూపిద్దామని అంటున్నారట. ఆఖరుకు సిఎం. రేవంత్‌రెడ్డి నైనా ఎదిరిద్దాం? మిల్లర్ల సత్తా ఏమిటో రాజకీయ పార్టీలకు చూపిద్దామంటున్నారట? ఇప్పుడు సరెండర్ అయితే ఇక ఎవరు వచ్చినా,ఏ రాజకీయ అయినా మిల్లర్లను చిటికిన వేలు మీద ఆ డిస్తారు? ప్రభుత్వానే ఎదిరిస్తే ఏ రాజకీయపార్టీ మిల్లర్ల జోలికి రాదు. ఏ మీడియా పని గట్టుకొని వార్తలు రాయదు అని అనుకుంటున్నారట. నిరంతరం మిల్లర్ల మీద పనిగట్టుకొని వార్తలు రాస్తున్న మీడియా మీద కేసులు నమో దు చేస్తే తప్ప మీడియా కూడా దారికి రాదు అని అనుకుంటున్నారట. నాలుగు రోజులు ఆగితే గత ప్రభుత్వంలో వచ్చి రోజులు మళ్లీ మనకు వస్తాయని మిల్లర్లు అనుకుంటున్నారట? మిల్లర్ల సహకారం లేకుండా కాంగ్రెస్‌నాయకులు ఎలా రాజకీయం చేస్తారో మనం చూద్దామని మిల్లర్ల నాయకులు చర్చించుకుంటున్నారట? అయితే మిల్లర్లకు జిల్లాల సివిల్‌సప్లై అదికారుల సహకారం, ఆశీస్సులు పుష్కలంగా వున్న సంగతి తెలియందికాదు! జిల్లా స్థాయి అదికారుల మూలంగానే మిల్లర్లు ఇంతగా మారిపోయారన్న సంగతి అందరూ చెప్పుకుంటున్నదే. ఇప్పటికి కూడా జిల్లా స్థాయి అదికారులు ఎలా మిల్లర్లను కాపాడుకోవాలి? ఎలా వాళ్ల నుంచి సంతర్పణలు సొంతం చేసుకోవాలి అని ఎదురు చూస్తున్న అధికారులు తక్కువేం లేరు. హైదరాబాద్ నుంచి వచ్చే అధికారులు ఎప్పుడూ రాలేరు. వచ్చినా నిత్యం వుండలేరు. అడపా దడపా మాత్రమే రాగలరు. అలా వస్తూ వుండే అదికారులు అన్ని మిల్లులు మీద దాడులు చేయడం సాధ్యం కాదు. కాంగ్రెస్ సర్కారు వున్నంత కాలంలో కనీసం ఓ ఐదు వందల మిల్లుల మీద కూడా దాడులు చేయలేరు. లెక్కలు తేల్చలేరు. మిల్లర్ల మీద చర్యలు తీసుకోవాలన్నా సరే జిల్లా స్థాయి అధికారులు మాత్రమే చేయగలరు? ఎంత పెద్ద వ్యవస్థను తీసుకొచ్చినా రాష్ట్ర స్థాయి అదికారులు పూర్తి దృష్టి కేంద్రీకరించలేరు. అయినా స్థానిక అదికారులను కాదని, వాళ్ల ప్రమేయం లేకుండా, తోడ్పాటు తీసుకోకుండా రాష్ట్ర స్థాయి అదికారులు ఒక్క అడుగు కూడా ముందుకు వెయలేరు. సొంతంగా నిర్ణయాలు తీసుకోలేరు.? అందువల్ల జిల్లా స్థాయి అదికారులు తమకు అండగా వుంటారన్న భరోసాతో మిల్లర్లు వున్నారు? దాంతో మీడియా మీద కేసులు పెట్టాలన్న సలహాలు కూడా జిల్లా స్థాయి అదికారులే ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు. మీడియా దృష్టి లేకపోతే, వార్తలు రాయపోతే అదికారుల మీద కూడా వార్తలురావు. మిల్లర్ల అక్రమాలు వెలుగు చూడవు. అదికారుల సహకారాలు బైటకు రావు? ఉభయకుశలోపరిగా వుంటుంది? అని అటు అధికారులు, అటు మిల్లర్లు ఒక అవగాహనతో ముందుకు సాగుతున్నారట!!!



నిర్భయమైన వార్తా నిలయం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 10-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 195 రూ॥ 6.00

కొడంగల్‌లో ఎకోపామ్ ఫ్యాక్టరీకి శ్రీకారం!

- లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు
- రైతులకు వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగంలోనూ అవకాశాలు కల్పించడమే లక్ష్యం
- రైతు బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



కొడంగల్, నేటిధాత్రి:

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేయడం, రైతులకు పంటల సాగుతో పాటు వాటి ప్రాసెసింగ్ ద్వారా అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడం ఈ పరిశ్రమ ఏర్పాటు వెనుక ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

కొడంగల్ నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమ అందుబాటులోకి వస్తే పామాయిల్ సాగు చేసే రైతులకు తమ పంటకు స్థానికంగానే ప్రాసెసింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల విస్తరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.

రైతులతో ముఖాముఖి.. వ్యవసాయానికి ప్రాధాన్యం

హకీంపేటలో నిర్వహించిన మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోలో ముఖ్యమంత్రి పాల్గొని వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక వ్యవసాయ పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు సంబంధించిన ప్రదర్శనలను పరిశీలించారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించారు. పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమై పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు.

రూ.9 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు

కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం రూ. 9,053.48 కోట్ల అంచనా వ్యయంతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సంబంధిత కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో రూ. 5,060 కోట్లతో కొత్వాల్‌గూడ నుంచి నాచారం వరకు రేడియల్ రోడ్డు-2 నిర్మాణం, రూ. 2,100 కోట్లతో మహబూబ్‌నగర్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశ, రూ. 1,410 కోట్లతో 223 బీటీ రహదారుల పనులు ఉన్నాయి.

విద్యారంగంలో రూ. 123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల, రూ. 118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్లు, మద్దూరులో నైపుణ్యాభివృద్ధి కేంద్రం తదితర పనులు కూడా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఉన్నాయి.

రైతు బహిరంగ సభలో సీఎం పాల్గొనడం

నవంబర్ 9న హకీంపేటలో నిర్వహించిన రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సభకు పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, సాగునీటి వసతులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల విస్తరణ వంటి అంశాలకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యం కల్పించారు. మొత్తంగా కొడంగల్ ప్రాంతంలో వ్యవసాయం, పరిశ్రమలు, రహదారులు, విద్య, సాగునీటి రంగాలను సమాంతరంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో లగచర్ల ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ కీలకమైన ప్రాజెక్టుగా నిలవనుంది. అయితే పరిశ్రమ నిర్మాణం, ప్రారంభం, రైతులకు అందించే సేవలు, ఉపాధి కల్పన వంటి అంశాల్లో తదుపరి కార్యాచరణ ఎలా ఉంటుందనేది కీలకంగా మారనుంది.

బియ్యం ధరలకు కళ్లెం.. గరిష్ఠ ధరలు ఖరారు!

కిలో బియ్యం రూ. 66 నుంచి రూ. 79 వరకు నిర్ణయం

- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.. అక్రమ నిల్వలపై నిఘా
- పదేపదే ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ ప్రయోగం: చీఫ్ రేషనింగ్ ఆఫీసర్



హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలో పెరుగుతున్న బియ్యం ధరలకు కళ్లెం వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా బియ్యం ధరలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బియ్యం వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించకుండా పౌరసరఫరాల శాఖ గరిష్ఠ ధరలను నిర్ణయించింది. వివిధ రకాల బియ్యానికి కిలో ధరను రూ. 66 నుంచి రూ. 79 వరకు ఖరారు చేసింది.

రకాల వారీగా గరిష్ఠ ధరలు

ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో గరిష్ఠ ధర రూ. 66గా, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం బియ్యం రూ. 74గా నిర్ణయించింది. హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాల బియ్యం కిలో గరిష్ఠ ధర రూ. 79గా ఖరారు చేసింది. ఈ ధరలకు మించి విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని వ్యాపారులు, రైస్ మిల్లుల యజమానులను పౌరసరఫరాల శాఖ హెచ్చరించింది.

బ్లాక్ మార్కెటింగ్ చేస్తే చర్యలు

రాష్ట్రంలో బియ్యం కొరత ఉందంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కొరత పేరుతో ధరలు పెంచే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించే దళారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదేపదే అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నకిలీ ఎమ్మార్పీ స్టిక్కర్లతో విక్రయిస్తే కేసులు

బియ్యం బస్తాలపై ఎమ్మార్పీ ధరను మించి విక్రయించినా, తప్పుడు ధరల స్టిక్కర్లు అంటించి వినియోగదారులను మోసం చేసినా కేసులు నమోదు చేస్తామని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ హెచ్చరించారు. ముఖ్యంగా 25 కిలోల బియ్యం బస్తాపై 26 కిలోలుగా చూపించే స్టిక్కర్లు వేస్తే చర్యలు తప్పవన్నారు. రిటైలర్లకు నేరుగా రైస్ మిల్లుల నుంచే బియ్యం సరఫరా చేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.

ప్రత్యేక తనిఖీలకు పౌరసరఫరాల శాఖ సిద్ధం

ధరల నియంత్రణ కోసం పౌరసరఫరాల శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టనుంది. రైస్ మిల్లులు, హోల్‌సేల్ వ్యాపారులు, రిటైల్ దుకాణాల్లో నిల్వలు, విక్రయ ధరలను పరిశీలించనున్నారు. అధిక ధరలకు బియ్యం విక్రయించడం, అక్రమంగా నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలకే బియ్యం విక్రయించాలని వ్యాపారులకు సూచించారు.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

బియ్యం కొనుగోలు సమయంలో బస్తాపై ముద్రించిన ఎమ్మార్పీ ధరను పరిశీలించాలని అధికారులు సూచించారు. నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే పౌరసరఫరాల శాఖకు ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. బియ్యం ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు ఉపశమనం కల్పించడమే ప్రభుత్వ చర్యల ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.

అభివృద్ధికి కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేయాలి!

కరీంనగర్‌లో రూ. 4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన

- డంప్‌యార్డు సమస్యను పరిష్కరిస్తాం.. అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం: బండి సంజయ్
- ఎన్నికల వరకే రాజకీయాలు.. అభివృద్ధే లక్ష్యం: మంత్రి పొన్నం



కరీంనగర్, నేటిధాత్రి:

కరీంనగర్ నగర అభివృద్ధికి మరో అడుగు పడింది. నగరంలో సుమారు రూ. 4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇరువురు నేతలు నగర అభివృద్ధి, డంప్‌యార్డు సమస్య పరిష్కారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంపై మాట్లాడారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కరీంనగర్ డంప్‌యార్డు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమస్యను రాజకీయ వివాదంగా మార్చవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించడం, కాంట్రాక్టర్లను భయపెట్టడం వల్ల పనులు ముందుకు సాగవని అన్నారు.

కరీంనగర్ నగర ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నీచ రాజకీయాలకు స్వస్తి పలకాలని, అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజల ప్రయోజనాల కోసం చేపట్టే పనులకు అందరూ సహకరించాలని కోరారు.

ఎన్నికల వరకే రాజకీయాలు.. అభివృద్ధే ముఖ్యం

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ డంప్‌యార్డు సమస్య ఇప్పటిది కాదని, దీర్ఘకాలంగా కొనసాగుతున్న సమస్య అని పేర్కొన్నారు. దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కూడా హామీ ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివృద్ధితో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో కరీంనగర్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని నేతలు పేర్కొన్నారు. రూ. 4 కోట్ల అభివృద్ధి పనులు నగరానికి ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రేవంత్‌కు ఎర్రబెల్లి సవాల్

సీఎం రేవంత్.. పదేళ్ల పాలనతో మూడేళ్ల పాలనను పోల్చి చూసుకో!



- కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో ప్రజలే నిర్ణయిస్తారు
- మేడిగడ్డ మరమ్మతులకు హరీశ్‌రావుకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదు?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్ర విమర్శలు

వరంగల్, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో రాష్ట్ర పరిస్థితిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రికి సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎలా ఉండేది? ఇప్పుడు మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఎలా ఉందో ఒక్కసారి పరిశీలించుకోవాలని అన్నారు. గతంలో తెలంగాణలో కరువు పరిస్థితులు పెద్దగా ఉండేవి కావని, ప్రస్తుతం సాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.

నీళ్ల కోసం పోరాడిన చరిత్ర మాది

తెలంగాణకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పోరాటాలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనూ ఎస్సారెస్పీకి నీళ్ల రాకపోవడంతో తాము పోరాటం చేశామని, సుప్రీంకోర్టు వరకు వెళ్లి తెలంగాణకు నీళ్ల సాధించామని గుర్తుచేశారు. నీళ్ల కోసం పాదయాత్రలు చేసిన చరిత్ర తమదేనని, తెలంగాణ ఉద్యమ సమయంలో సొంత ఖర్చులతో ఢిల్లీకి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసి ప్రయాణించిన ఘనత కూడా తమకే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా తెలంగాణ నీళ్ల కోసం ఇలాంటి పోరాటం చేశారా? అని ప్రశ్నించారు.

మేడిగడ్డ మరమ్మతులకు ఎందుకు అప్పగించడం లేదు?

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతుల అంశాన్ని ప్రస్తావిస్తూ హరీశ్‌రావు మూడు నెలల్లో మరమ్మతులు చేసి చూపిస్తామని చెబుతున్నా ప్రభుత్వం ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమంటున్న ముఖ్యమంత్రి నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల మధ్యకు వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. కాళేశ్వరం జలాలను వినియోగించుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని, కమీషన్లపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టులపై లేదని విమర్శించారు. సుమారు 750 టీఎంసీల నీటిని దిగువకు వదిలేశారని ఆరోపించారు.

రైతులను కరువు కాటకాల్లోకి నెట్టారు

రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడతాయని ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని ఎర్రబెల్లి ఆరోపించారు. రైతులు వరి సాగు చేయవద్దని చెబుతున్న ముఖ్యమంత్రి, ప్రాజెక్టులన్నీ ఖాళీ అయ్యాయని ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావం ఉన్న ప్రాంతాల్లో కొన్నింటినే కరువు మండలాలుగా ప్రకటించడం సరికాదన్నారు. విత్తనాల కోసం రైతుల నుంచి స్వీయ ధ్రువీకరణ పత్రాలు కోరుతూ వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదని పేర్కొన్నారు.

24 గంటల విద్యుత్.. సాగునీటి సౌకర్యాలు ఎక్కడ?

కేసీఆర్ పాలనలో రైతులకు 24 గంటల విద్యుత్ అందించామని, ఇప్పుడు విద్యుత్ సరఫరా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం పాలకుర్తి ప్రాంతాన్ని కరువు మండలంగా ఎందుకు ప్రకటించిందని నిలదీశారు. గతంలో రాష్ట్రంలో వరద నష్టం ఉండేదని, ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. కరోనా సమయంలో ప్రపంచ దేశాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కేసీఆర్ ప్రజలకు ధైర్యం చెప్పారని, ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మాత్రం సమస్యలు వచ్చినప్పుడు తనకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

తనపై, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని ఎర్రబెల్లి అన్నారు. తనపై ఉన్న కేసులన్నీ ప్రజల కోసం చేసిన పోరాటాలకు సంబంధించినవి కావని, వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించినవని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆర్టీఐ చట్టాన్ని అడ్డుపెట్టుకుని దందాలు చేశారని ఆరోపించారు. నారాయణగూడ ఫ్లైఓవర్ కింద ప్రింటింగ్ ప్రెస్ నిర్వహణతో రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, ప్రింటింగ్ ప్రెస్ అద్దె చెల్లించకపోవడంతో యజమాని కోర్టు ద్వారా నోటీసులు ఇప్పించి ఖాళీ చేయించారని విమర్శించారు. అయితే తమది తరతరాలుగా వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబమని, తాము ఉన్నత చదువులు చదవకపోయినా నీతిగా, నిజాయితీగా జీవిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. తనపై, తమ పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

కొడంగల్‌కే నిధులా? రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల పరిస్థితి ఏంటి?

ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారని, రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదని ఎర్రబెల్లి విమర్శించారు. కొడంగల్‌లోనే భారీగా నిధులు ఖర్చు చేస్తున్నారని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అభివృద్ధి, రైతుల సమస్యలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే విమర్శలు చేస్తున్నారని, ముందుగా వారికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కూడా తీవ్రంగా దెబ్బతిన్నదని ఆరోపించారు.

హామీలు ఏమయ్యాయి?

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పి, మరోవైపు పురుషుల ప్రయాణ ఛార్జీలను పెంచారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, పెన్షన్లు, రైతులకు సంబంధించిన వాగ్దానాల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ పథకం తెలంగాణలో అమలు చేసిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం ఆ తరహా కార్యక్రమానికి ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

రైతుల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే ముఖ్యమంత్రి ప్రాధాన్యం ఇస్తున్నారని ఎర్రబెల్లి ఆరోపించారు. అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి అర్హులైన రైతులకు ఆర్థిక సాయం అందించాలని, సాగునీటి ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. మేడిగడ్డ మరమ్మతుల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలు పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

చివరగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఎర్రబెల్లి, ప్రజల మధ్యకు వచ్చి ప్రభుత్వ పనితీరుపై చర్చించాలని సవాల్ విసిరారు. రాజకీయంగా ఎదుర్కొంటామని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని హెచ్చరించారు.

జనవరి 25 నుంచి జనగణన - 2027

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్రంలో జనగణన - 2027 నిర్వహణకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు సోమవారం జీఓ ఎంఎస్ నెం. 155ను జారీ చేసింది. జనవరి 25,2027 నుంచి ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి జనాభా లెక్కల సేకరణ చేపట్టనుంది. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది.

15 రోజుల పాటు స్వీయ జనగణన

జనవరి 10 నుంచి 24, 2027 వరకు స్వీయ జనగణనకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ సమయంలో ప్రజలు తమ కుటుంబానికి సంబంధించిన వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చు. అనంతరం జనవరి 25 నుంచి జనగణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తారు. ఫిబ్రవరి 28 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

జనగణన ప్రక్రియలో భాగంగా మార్చి 1 నుంచి 5, 2027 వరకు రివిజనల్ రౌండ్ నిర్వహించనున్నారు. ఈ దశలో అవసరమైన సవరణలు, పునఃపరిశీలన చేపట్టనున్నారు. 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను జనగణనకు ప్రామాణిక తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ గెజిట్‌లో కేంద్ర నోటిఫికేషన్

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర గెజిట్‌లో పునఃప్రచురించింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం జనగణన నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేయనుంది. ప్రజలు స్వీయ జనగణనతో పాటు ఇంటింటి సర్వే సమయంలో సరైన వివరాలు అందించి జనగణన ప్రక్రియకు సహకరించాలని ప్రభుత్వం సూచించింది.



నిజాన్ని నిర్భయంగా రాస్తాం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 10-11-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 195 రూ॥ 6.00

FRACSPACE® PRESENTS

RELIGIOUS INDIA



The Ultimate Shiva Concert

శివ భక్తి సంగీత విభావరి

Harish Sagane & Band • Live

హరీష్ సగనే బ్యాండంతో ప్రత్యక్ష సంగీత కార్యక్రమం

14 November 2026 • 7:30 PM

14 నవంబర్ 2026 • సాయంత్రం 7:30 గంటలకు

Tavaro Resort, Kokapet

తవారో రిసార్ట్, కోకాపేట్

Tickets available on BookMyShow • టికెట్లు బుక్‌మైషోలో లభ్యం

10% OFF

Bring this newspaper cutout to the venue and get 10% off tickets.

ఈ పేపర్ కటింగ్‌ను వేదిక వద్ద చూపించి టికెట్లపై 10% తగ్గింపు పొందండి.

*Limited tickets available at the venue. Tickets are available on a first-come, first-served basis only.

*వేదిక వద్ద పరిమిత టికెట్లు మాత్రమే. ముందుగా వచ్చిన వారికి ముందుగా టికెట్లు లభిస్తాయి.

Revanth's Strategy: A Golden Opportunity for Telangana

INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

RAKSHA EXPO 2026 | CLIMATE CHANGE CONCLAVE | IndiaJoy 2026 | START UP SHOWCASE

Product Exhibitions | Policy Conclave | Fireside Sessions | Telangana Culture, Heritage and Food





Hyderabad , NetiDhathri :

There is a saying: one might fight against a powerful person, but it is impossible to win against someone who is favored by luck! It is well known that the Revanth-led government is organizing the 'Invest Telangana Global Summit 2026' from December 7th to 9th to attract investments into the state. There is a strong possibility that the state could hit the jackpot in terms of investments through this summit. With international tech markets experiencing sudden volatility, cautious investors are shifting their capital toward the safer environment of India. The investment summit—to be held in the 'Future City'—comes at an opportune moment and could prove to be a major boon for the state; it is a golden opportunity for the Revanth government. Given that Hyderabad has emerged as a viable alternative to Bengaluru in terms of infrastructure, there is a strong likelihood that global investors will turn their attention toward Telangana. Let us examine how this might unfold.

Much like Karnataka, Telangana has a strong potential to attract significant international investments in the coming days. Currently, global tech giants—driven by concerns over an 'AI bubble'—are looking beyond the US and Chinese markets for safer alternatives. In this context, the 'Invest Telangana Global Summit 2026,' scheduled for December 7, 8, and 9 at the prestigious 'Bharat Future City' in Hyderabad, is set to become a pivotal milestone that could reshape the state's economic landscape. Telangana possesses the capacity to attract large-scale investments, having already proven its mettle in drawing capital. Through the previous Investors Summit, the state secured investment proposals worth approximately $69 billion (¹ 5.75 lakh crore) and entered into over 75 strategic agreements. Plans are now in place for the upcoming summit to further accelerate this momentum. Under the leadership of Chief Minister A. Revanth Reddy, the state government is moving forward with a "Telangana Rising" vision. The government's primary objective is to transform Telangana into a $1 trillion economy by 2034 and a $3 trillion economy by 2047. As India aims to become a $30 trillion economy by 2047, a roadmap has been prepared for Telangana to contribute a 10% share to the nation's GDP. Despite fluctuations in the IT sector within global markets, Telangana has diversified its focus beyond just IT. Notably, Telangana accounts for nearly 40% of India's total pharmaceutical production; dedicated pavilions for this sector are being set up at the summit. A large-scale 'Raksha Expo' (Defense Expo) is being organized as part of this summit to attract global investors. Through 'Fab City,' the necessary infrastructure is already in place to draw international chip manufacturing companies. Additionally, 'IndiaJoy 2026'—an event dedicated to the animation and gaming sectors—is being showcased on this platform. Just as Bengaluru serves as a key asset for Karnataka, Hyderabad—with its world-class infrastructure—acts as a major advantage for Telangana. The state also features the 'TG-iPASS' system, which grants statutory clearances for setting up industries in just 15 days. Telangana, which ranks second in the country for fostering startups, boasts robust ecosystems such as T-Hub, T-Works, and WE-Hub. The fact that this global summit is taking place in a region currently being developed into a 30,000-acre 'net-zero' (carbon-neutral) smart city is further boosting investor sentiment. While Karnataka is surging ahead with $115 billion in proposals across the renewable energy and automotive sectors, Telangana is emerging as an increasingly lucrative alternative for global investors, thanks to its strategic geographical location, vast land banks, and a strong ecosystem for the pharmaceutical and defense industries. The summit, scheduled for December, is set to host over 2,500 international delegates and diplomats from more than 44 countries. With global CEOs in attendance, it is becoming increasingly clear that, much like Karnataka, Telangana also stands a strong chance of securing mega-investment deals worth hundreds of billions of dollars in the near future.

Why such optimism?

Major international financial institutions estimate that approximately $115 billion (about ¹ 9.6 lakh crore) in foreign investment could flow into the Indian stock markets in the coming days. At a time when IT companies in the United States are facing market volatility—amid concerns over an "AI bubble"—global brokerage firms like J.P. Morgan and Bank of America (BofA) have issued highly positive reports on India's economic growth. Currently, international investors are re-evaluating their global portfolios; in this process, their exposure to the Indian market remains below standard benchmark levels. Brokerage firms calculate that if these foreign investors shift capital away from the IT sector in international markets and increase their holdings in India to reach standard benchmark levels, the resulting inflow could reach approximately $115 billion. Bank of America noted that while U.S. markets are currently rattled by fears of an "AI investment bubble," India has very limited exposure to the global AI investment cycle. This positions India to remain resilient even in the event of a downturn in international markets. Furthermore, the decline in global crude oil prices serves as a significant advantage for India. This helps keep domestic inflation under control and boosts corporate profits. According to a J.P. Morgan report, a significant portion of upcoming investments is expected to flow into the Indian banking and real estate sectors. In addition to this global sentiment, various states within India are also successfully attracting substantial investments. For instance, through its 'Global Investors Meet,' the state of Karnataka has secured investment proposals worth approximately $115 billion across sectors such as renewable energy, semiconductors, and automobiles. Overall, in the eyes of global investors, the Indian market currently appears to be a safer alternative compared to the markets in China or the United States.

Why did the AI bubble burst in the United States?

Over the past few years, tech giants in the U.S. market—such as Microsoft, Nvidia, and Alphabet—reaped massive gains driven by the hype surrounding artificial intelligence (AI). Recently, however, the situation has shifted abruptly. Investors have grown increasingly concerned that, despite companies spending hundreds of billions of dollars on AI infrastructure—including data centers, chips, and power—the corresponding revenue has failed to materialize. Following the U.S. midterm election results, fears have emerged regarding the potential for stricter regulations on data center development and AI governance. On a single day (November 5), the U.S. Nasdaq index plummeted by 5.5%, wiping out between $2.5 trillion and $3.2 trillion in investor wealth. The collapse of the U.S. tech market sent shockwaves globally, triggering a massive sell-off in regions heavily reliant on the technology and semiconductor sectors—notably in South Korea (where the KOSPI index fell by 9%), China (where the STAR 50 index saw a sharp decline), and across European markets.

$3.5 Trillion in Wealth Evaporates in China (Approximately ¹ 329 Lakh Crore!)

China's stock market has recently faced a severe crisis. Since reaching a peak last May, approximately $3.5 trillion (roughly ¹ 329 lakh crore in Indian currency) of investor wealth has evaporated from China's mainland markets. To put this in perspective, the loss suffered by the Chinese market is equivalent to nearly 84% of India's total annual GDP (which stands at approximately $4.15 trillion). The impact of this decline has been most severe on Chinese companies operating in the fields of artificial intelligence (AI), semiconductors, and chip manufacturing. An index tracking China's top AI and chip companies has plummeted by 40% in just four months (from its peak in July). This resulted in the wiping out of approximately $480 billion (nearly ¹ 45 lakh crore) from the STAR 50 index alone. Shares of prominent Chinese AI-driven companies—such as the robotics firm 'Unitree' and graphics/chip companies 'MetaX' and 'Moore Threads'—plummeted by 50% to 85%. By the end of October, the CSI 300—a major index for the Chinese stock market (comparable to India's Nifty 50)—had recorded losses for 12 consecutive weeks. This marks the longest streak of weekly losses since the index's inception in 2005. Much like their American counterparts, Chinese companies had invested heavily in AI infrastructure and the development of humanoid robots. However, the failure to attract the expected number of customers or generate sufficient commercial revenue has fueled anxiety among investors. Furthermore, the stringent restrictions and regulations imposed by the United States on the export of technology and semiconductors to China have dealt a devastating, potentially irreparable blow to the Chinese AI sector. A slowdown in domestic consumer demand within China, compounded by a crisis in its real estate sector, has further exacerbated the situation. Although China's central bank recently announced a special package of approximately $15 billion—along with 'share buyback' offers for technology companies—to shield markets from heavy losses and halt a decline in share prices, there are still no signs of a recovery. Meanwhile, as domestic consumption in China continues to fall, India is experiencing robust domestic demand, driven by a growing middle-class population. In the MSCI Emerging Markets Index (MSCI EM Index)—a benchmark followed by investors globally—China's weight is being consistently reduced, while India's share is increasing. Consequently, international index funds are compelled to sell their Chinese holdings and, in turn, invest in Indian equities. Furthermore, the sudden, stringent regulations and restrictions imposed by the Chinese government on its own tech giants (such as Alibaba and Tencent) have created a sense of insecurity among international investors. In contrast, India's democratic framework and the transparent regulatory environment overseen by SEBI (Securities and Exchange Board of India) are proving attractive to foreign investors.

Surge in Foreign Investment in India

At a time when there are uncertainty surrounding tech stocks globally, Foreign Institutional Investors (FIIs) have turned their attention toward the Indian stock market (Dalal Street). In just one week, foreign investors poured approximately ¹ 45,960 crore into Indian equities. The primary reasons for this are as follows: With the AI sector facing volatility in countries like the US and China, global funds are shifting their investments toward India, which offers a more stable environment and consistent growth. India's robust economic growth, combined with the high-premium listing of companies like 'Jio Platforms,' has proven highly attractive to foreign investors. Significant buying in major banking stocks—such as ICICI Bank, HDFC Bank, and SBI—has steered domestic indices toward gains. Furthermore, recommendations by SEBI—including the potential removal of the Long-Term Capital Gains (LTCG) tax to further attract foreign capital—have bolstered investor sentiment. It is worth noting that during the first half of 2026, foreign investors had withdrawn large sums of money from the Indian market. However, following the 'bursting of the AI bubble' and the subsequent shifts in global markets, investments have begun to flow back into India. Whether this trend will be short-lived or persist in the long term depends on crude oil prices and international geopolitical conditions. Given that the Democrats have gained the upper hand in the US, even if Trump were to launch attacks on Iran—perhaps in the interim period before January—he would eventually be compelled to engage in negotiations. The Democrats do not support a war with Iran. With this scenario appearing highly likely, there is a strong possibility that international oil prices will trend downward.


A Golden Opportunity for Telangana

At a time when global markets are facing volatility—notably with the decline in the tech sector, partly driven by concerns over an 'AI bubble' in the United States—the 'Invest Telangana Global Summit 2026,' scheduled for December 7–9, presents a strategic, golden opportunity for the state. In economics, there is a concept known as the "rotation of capital." When uncertainty grips global markets, international investors tend to withdraw from high-risk areas and seek out safer alternatives that offer stable growth. Against this backdrop, the summit could yield significant benefits for Telangana. Currently, international funds are pulling investments out of the IT/tech sectors in the U.S. and China. According to projections by global institutions like J.P. Morgan, these capital flows are expected to shift toward India. By showcasing its business-friendly environment to global investors at this precise juncture, Telangana stands a strong chance of attracting a substantial share of these redirected investments. The primary reason for the downturn in U.S. markets is the failure of AI-related investments to generate adequate returns. The Telangana government has designed this summit to encompass not only the IT sector but also other key industries currently in high global demand. Through a dedicated 'Raksha Expo' (Defense Expo) held as part of the summit, the state is attracting international defense manufacturing firms—a sector that enjoys consistent demand, largely independent of global market fluctuations. Similarly, the pharmaceutical sector remains resilient, remaining unaffected by global market crises; with Telangana serving as India's 'pharma capital' (accounting for a 40% share), the state has emerged as a highly reliable destination for global investors. Furthermore, the government's focus on hardware and semiconductor manufacturing—exemplified by 'Fab City'—alongside software, provides added confidence to investors. When markets are booming, share prices of international companies often soar; however, during market downturns, investors tend to shift their capital into long-term tangible assets or enduring government projects. The 'Bharat Future City' project—an ambitious 30,000-acre development by the Telangana government—serves as an excellent platform for such long-term (institutional) investors. Additionally, there is currently a significant influx of global capital ready to be invested in initiatives addressing climate change. As part of this summit, the Telangana government is taking strategic steps—through the 'Telangana Climate Conclave,' to be held specifically on December 8—to attract investments for eco-friendly, net-zero projects. True investors often lay the groundwork for future growth precisely during periods of economic slowdown or market volatility. Therefore, at a time when global markets are facing distress, Chief Minister Revanth Reddy's personal assurance regarding the security and growth potential of investments will further strengthen Telangana's brand image on the international stage. This initiative will undoubtedly provide a significant boost to the state government's roadmap toward achieving a $1 trillion economy.

State Government Adopts a Strategic Approach

The 'Invest Telangana Global Summit 2026,' scheduled to be held in Hyderabad from December 7 to 9, is not merely a routine conference; it represents a proactive, well-planned initiative by the state government to navigate global economic shifts and attract investments. Recognizing the current uncertainties facing the IT and Artificial Intelligence (AI) sectors internationally, Chief Minister A. Revanth Reddy has explicitly stated that the state is realigning its IT and industrial policies to align with contemporary global trends—ensuring that the state does not rely solely on the software sector. Policies are being crafted with a focus on safeguarding the interests of investors. To ensure that the flow of investment into the state remains uninterrupted by global market volatility, the government has identified 14 distinct industrial sectors; this diversification ensures that even if one sector experiences a slowdown, others can sustain the economy. Alongside IT, the summit places equal emphasis on sectors such as Defense (Defense Expo), Life Sciences, Green Energy (Climate Conclave), and Advanced Manufacturing. Furthermore, Chief Minister Revanth Reddy has directed officials to submit a comprehensive report on the status of previously signed agreements—specifically, to what extent these have been implemented on the ground and what progress has been made. This initiative helps in examining the financial accessibility of foreign companies and the international challenges they face. When global markets falter, investors seek security. Recognizing this, the government—using the curtain-raiser event for the summit as a platform—offered a strong assurance to foreign investors. The Chief Minister provided a personal guarantee to the global CEOs, stating, "Your investments in Telangana are completely secure; I will personally act as the custodian for your investments."

రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన కీసర ఎస్సై



హైదరాబాద్ , నేటిధాత్రి:
మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర సబ్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి శ్రీనివాస్ అవినీతికి పాల్పడుతూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్‌డ్‌గా పట్టుబడ్డారు. కేసులో నిందితుడిగా ఉన్న ఒకరు కేసు విచారణను పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఎస్సైను కోరగా అందుకు ప్రతిఫలంగా రూ.2 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో ఫిర్యాదుదారుడు ఏసీబీని ఆశ్రయించగా సోమవారం ఎస్సైను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడినందుకు అతడిపై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు ఏసీబీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

సొసైటీ చైర్మన్ పదవి విద్యావంతులకు మాత్రమే ఇవ్వాలి

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్



మంగపేట, నేటిధాత్రి:
సహకార సంఘాల (సొసైటీల) ప్రక్షాళన కోసం జ్వాలా చైర్మన్ కోడెల నరేష్ గళం విప్పారు. సొసైటీ చైర్మన్ పదవిని కేవలం చదువుకున్న విద్యావంతులకే కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో సొసైటీ పాలకవర్గ అయాం ఆధ్వర్యంలో అభివృద్ధి అనేది బాగా జరిగిందని రైతులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు కానీ ఇప్పుడు కూడా అలాంటి అభివృద్దే కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు అలాగే గతం లోని మాక్స్ సెంటర్ల ధ్వారా జరిగిన భారీ అవకతవకలను గుర్తుచేస్తూ ఇప్పటికైనా ప్రవేట్ వారికి మాక్స్ సెంటర్లు అప్పగించకుండా సొసైటీ వారికి కానీ లేదా మహిళలల ధ్వారా నడుపుతున్న ఐ కే పి ల వారికి అయిన సెంటర్లు కేటాయించాలని నరేష్ కోరారు అలాగే కనీసం పదవ తరగతి చదువుకున్న వారికే చైర్మన్ పదవిని ఇస్తేనే బాధ్యతాయుతంగా ఉంటుందని ఆయన తెల్చిచెప్పారు మాక్స్ సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై ఏటా కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయకమైన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హత గలవారికే పదవులు కట్టబెట్టాలని డిమాండ్ చేశారు

మాదిగ మహారాజుల శోభాయాత్ర

కరపత్రం ఆవిష్కరణ



దుగ్గొండి నేటిధాత్రి:
మాదిగ జాగృతి సంఘం (ఎంఎజేఎస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగ మహారాజుల శోభాయాత్రను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దుగ్గొండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఎంఎజేఎస్ మండల నాయకుడు మామునూరి దీక్షిత్ మహారాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎజేఎస్ మండల నాయకులు ప్రవీణ్ మహారాజ్, మహేష్ మహారాజ్, జయంత్ మహారాజ్, ప్రశాంత్ మహారాజ్, సునీల్ మహారాజ్, నాగరాజు మహారాజ్, యుగేందర్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకప్పుడు భక్తిశ్రద్ధలతో..

ఇప్పుడు పేలుడు శబ్దాలతో..



- దీపావళి సంబరాల పేరుతో కాలుష్యం...!
- పేలుడు పదార్థాలతో మూగజీవాలకు నరకప్రాయం..

పరకాల,నేటిధాత్రి
ఒకప్పుడు దీపావళి పండుగను భక్తిశ్రద్ధలతో,సంప్రదాయబద్ధంగా దీపాలు వెలిగిస్తూ,కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేవారు. ఇళ్ల ముందు దీపాలు వెలిగించడం,లక్ష్మీపూజలు నిర్వహించడం,బంధుమిత్రులతో సంతోషాలను పంచుకోవడం పండుగలో ప్రత్యేకతగా ఉండేది. కానీ కాలక్రమేణా దీపావళి పండుగ సంబరాల తీరు మారిపోయింది. దీపాల వెలుగులు,ఆధ్యాత్మిక వాతావరణం కంటే బాణసంచా పేలుళ్లు,భారీ శబ్దాలకే ఎక్కువ ప్రాధాన్యత పెరుగుతోంది. పండుగ సంబరాల పేరుతో విచ్చలవిడిగా టపాసులు కాల్చడం వల్ల వాయు,శబ్ద కాలుష్యం పెరుగుతోంది. బాణసంచా నుంచి వెలువడే పొగ,ధూళికణాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తుండగా,భారీ శబ్దాలు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,గర్భిణులు,శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నవారు ఈ కాలుష్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాణసంచా పేలుళ్ల ప్రభావం మనుషులకే కాకుండా మూగజీవాలపై కూడా తీవ్రంగా పడుతోంది. భారీ శబ్దాలకు కుక్కలు,పిల్లులు,పక్షులు భయాందోళనలకు గురవుతున్నాయి. శబ్దాలను తట్టుకోలేక కుక్కలు పరుగులు తీయడం,పిల్లులు దాక్కోవడం,పక్షులు తమ ఆవాసాలను విడిచి ఎగిరిపోవడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. మనుషులకు పండుగ ఆనందాన్ని అందించే బాణసంచా శబ్దాలు మూగజీవాలకు మాత్రం భయాన్ని,ఆందోళనను కలిగిస్తున్నాయి. వాటి బాధను గుర్తించకుండా టపాసులు కాల్చడం పట్ల జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీపావళి అంటే చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. అలాంటి పండుగను కాలుష్యానికి,ఇతర జీవరాశులకు ఇబ్బందులకు కారణంగా మార్చకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆనందం పేరుతో ప్రకృతికి హాని కలిగించకుండా,బాణసంచా వినియోగాన్ని తగ్గించి దీపాల వెలుగులతో పండుగను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. పర్యావరణాన్ని కాపాడటం, మూగజీవాల పట్ల కరుణ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే దీపావళి సంబరాలు పర్యావరణహితంగా సాగాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

వైద్య రంగంలో మంచిర్యాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం!

మంచిర్యాల,నేటి ధాత్రి:
జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలు, మెరుగైన శస్త్రచికిత్స సదుపాయాలు,సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మంజూరైన రెండు నూతన అంబులెన్సులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్ఎంఓ శ్రీధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్ తదితరులు పాల్గొన్నారు.



- ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.9 కోట్లకు పైగా డీఎంఎఫ్ నిధులు.. ఆధునిక వైద్య పరికరాలు, సూపర్ స్పెషాలిటీ సేవలకు చర్యలు
- జనవరి 26 నాటికి నూతన ఆసుపత్రి భవనంలో వైద్య సేవల ప్రారంభమే లక్ష్యం: కలెక్టర్ కుమార్ దీపక్

వైద్య రంగానికి రూ.9 కోట్లకు పైగా నిధులు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) నిధుల నుంచి వైద్య రంగానికి రూ.9 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలకు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. వెంటిలేటర్ల కొరతను అధిగమించేందుకు 10కి పైగా నూతన వెంటిలేటర్లను కొనుగోలు చేశామని,ఇందులో మాతా శిశు ఆసుపత్రికి నాలుగు,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఆరు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. ఇప్పటికే రూ.4 కోట్లకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తయిందని,అదనంగా రూ.4.2 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో మరిన్ని ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేస్తామన్నారు. మహిళలకు మెరుగైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు సుమారు రూ.80 లక్షల వ్యయంతో రెండు ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. వీటి ద్వారా తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. హెచ్ఐవీ, హెపటైటిస్–బి వంటి అధిక ప్రమాదం ఉన్న రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇందుకు అవసరమైన నిధులు కూడా మంజూరయ్యాయని తెలిపారు.

రోజుకు 2 వేల మందికి వైద్య సేవలు

ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజుకు సుమారు 1,700 నుంచి 2 వేల మంది వరకు బహిరంగ రోగులు (ఓపీ) వైద్య సేవలు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. మంచిర్యాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని,అందరికీ ఎలాంటి వివక్ష లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఆసుపత్రిలో పడకల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. నూతన ఆసుపత్రి భవనంలో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు సాధారణ ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడకుండా లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకును ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ట్రామా కేర్,క్రిటికల్ కేర్,ఐసీయూ, మాతా శిశు వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్సలు, డయాలసిస్,రక్తనిధి వంటి అన్ని రకాల వైద్య సదుపాయాలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించే పీఎం రాహత్ పథకం అమలులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని,వైద్యులు,నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు ప్రాధాన్యం

ప్రభుత్వ సహకారంతో ఇద్దరు న్యూరాలజిస్టులు,ఒక యూరాలజిస్టును నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పీజీ సీట్లు మంజూరయ్యాయని, గైనకాలజీ,పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాల్లో పీజీ వైద్య విద్య అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. వచ్చే ఏడాది సర్జరీ,అనస్థీషియా తదితర విభాగాల్లో పీజీ సీట్లు, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ కోర్సులు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్డియాలజిస్టు నియామకంతో పాటు క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం రోజుకు 300 నుంచి 500 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని, సీజన్‌లో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. వైద్య కళాశాల,ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి,2027 జనవరి 26 నాటికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి నూతన భవనంలో వైద్య సేవలు ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రైవేట్ అంబులెన్స్‌ల దోపిడీని సహించేది లేదు: ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలు వైద్యం,విద్య అని,ఈ రెండు రంగాల్లో ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిమిత వనరులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు మరో రెండు, మూడు నెలల్లో పూర్తయితే ప్రస్తుతం ఉన్న సమస్యల్లో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోనే గుండె సంబంధిత వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటు చేసి, కార్డియాలజిస్టును నియమించేలా కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను మంచిర్యాలలోనే అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు వ్యాపార ధోరణితో కాకుండా సేవాభావంతో పనిచేయాలని సూచించారు. రోగులను అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తూ కమీషన్ల కోసం ప్రయత్నించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అంబులెన్స్ సేవల నిర్వహణ,వివిధ మండలాల నుంచి ఆసుపత్రులకు రోగులను తరలించే దూరాలు,ఛార్జీలపై మరో పది రోజుల్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి రెండు అంబులెన్సులు అందించామని, అంతర్‌జిల్లా రోగుల తరలింపుతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 26న నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపడతామని వెల్లడించారు. జిల్లా వైద్య రంగాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ జెండాల రెపరెపలు

ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకల్లో కార్యకర్తల సందడి



మొగుళ్లపల్లి, నేటిధాత్రి:
మొగుళ్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ ఇస్తారని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. కాంగ్రెస్ పార్టీ జెండాలతో చౌరస్తా సందడిగా మారింది.
మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ–రవీందర్ దంపతులు, మొగుళ్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం కేక్ తినిపించి శాలువాతో సన్మానించారు.

మొగుళ్లపల్లి భవిష్యత్తుకు భరోసా గండ్రే

సర్పంచ్ చాట్ల విజయ–రవీందర్ దంపతులు మాట్లాడుతూ, మొగుళ్లపల్లి భవిష్యత్తుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భరోసా అని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా ఆయన సేవలు అందిస్తున్నారని తెలిపారు. సింగరేణి కార్మికుల కష్టాలు, గిరిజనుల సమస్యలు తెలిసిన నాయకుడిగా ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్‌కు మెజారిటీ ఖాయం: నర్సింగరావు

పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు మాట్లాడుతూ, మొగుళ్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మండల ప్రజలు కాంగ్రెస్‌కే మెజారిటీ ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్ల వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి: ఎండీ రఫీ

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ రఫీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామ్ నర్సింహారెడ్డి, చిట్యాల బ్లాక్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు–కోటేశ్వర్ రావు, జిల్లా నాయకుడు మేరుగు సురేష్ గౌడ్, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ జన్మదిన వేడుకలు



భూపాలపల్లి, నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.
అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన మ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది
ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ...
భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని, ఒకవైపు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, మరోవైపు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ప్రజానాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ని కొనియాడారు.
పేద ప్రజల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడిగా గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.
వారి నాయకత్వంలో భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజాసేవలో కొనసాగాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని తెలిపారు...... ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య పట్టణ అధ్యక్షుడు దాట్ల శీను దేవన్ వైస్ చైర్మన్ అంబాల శీను జిల్లా ఉపాధ్యక్షుడు భువన సుందర్ లక్ష్మి, శ్రీహరి, కౌన్సిలర్లు బొడ్డు అశోక్, బాడితల స్వామి, అరుణ్ రావు, పొన్నగంటి శీను, రాజు నాయక్, కురిమిళ్ళ శీను, మాకోటి ప్రభాకర్, కో ఆప్షన్ నెంబర్లు సజ్జనపు స్వామి ఆఫీస్ హైమాద్ రేణుక, పైడిపల్లి రమేష్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, బొడ్డ విజయ్ రంజిత్ సురేష్ సంతోష్ యువజన కాంగ్రెస్, రజినీకాంత్ ఎన్ ఎస్ యుఐ సురేష్, కిషోర్, వినోదు వినోదు, ప్రవీణ్ బాబు, మహేష్ రాజు,శశి, భాస్కర్, అఖిల్, మనీ, శ్రీకాంత్, నాగరాజు, రత్నాకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రాయితీపై హైబ్రిడ్ మొక్కజొన్న

విత్తనాల పంపిణీ



రామడుగు, నేటిధాత్రి:
జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పథకం కింద కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద రైతులకు యాభై శాతం రాయితీపై హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని రామడుగు సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన తెలంగాణ మక్కా మూడు(డిహెచ్ఎమ్ 206) హైబ్రిడ్ మొక్కజొన్న రకం విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేయడం జరిగింది. ఒక్కో నాలుగు కిలోల విత్తన బ్యాగు ధరలో రైతు వాటాగా మూడు వందల అరవై రూ.లు చెల్లించాల్సి ఉండగా, ఒక్కో ఎకరానికి ఎనిమిది కిలోల విత్తనాల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుంది. ఒక రైతుకు గరిష్టంగా రెండున్నర ఎకరాల వరకు మాత్రమే విత్తనాలు అందజేయడం జరుగుతుంది. రామడుగు మండలానికి మొత్తం యాభై ఆరు ఎకరాల విస్తీర్ణానికి సరిపడా నూటపన్నెండు బ్యాగుల విత్తనాలు కేటాయింగా, ఒక్కో బ్యాగు నాలుగు కిలోల చొప్పున మొత్తం నాలుగు వందల నలభై ఎనిమిది కిలోల విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఎమ్. ప్రభావతి, వ్యవసాయ విస్తరణ అధికారులు సుమాంజలి , అర్చన, శిరీష, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పిజెఆర్ స్టేడియం యోగా ప్రాంగణంలో

సౌకర్యాలు కలిపించండి...

ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ లకు యోగాభ్యాసకుల వినతి...



శేరిలింగంపల్లి,నేటిధాత్రి:
పిజెఆర్ స్టేడియంలోని యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ లకు యోగాభ్యాసకులు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. యోగ శిక్షకులు పుట్ట వినయ్ కుమార్ గౌడ్, జగన్నాథంలు అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, జడ్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత 12 సంవత్సరాలుగా పతాంజలి యోగ ప్రోటోకాల్ తో పిజెఆర్ స్టేడియంలో ప్రతిరోజు ఉచిత యోగా తరగతి కొనసాగుతుందని తెలిపారు. ప్రతి నెల జిహెచ్ఎంసి/సిఎంసీకి అభ్యాసకులందరూ విధిగా అద్దె చెల్లిస్తున్నామని అన్నారు. అయితే అందుకు తగిన సౌకర్యాలు లేవని ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కావున యోగా ప్రాంగణానికి పై కప్పు నిర్మించాలని, పాములు రాకుండా రక్షణగా చుట్టూ 3 ఫీట్ల ప్రహరీ నిర్మించాలని, అదేవిధంగా యోగా మ్యాట్లు, సౌండ్ సిస్టం, ఇతరత్రా విలువైన పరికరాలను భద్రపరుచుకోవడానికి రెండు గదులను సైతం నిర్మించి ఇవ్వాలని, షెడ్డు చుట్టూ ఎండ వెలుతురు గాలి ప్రసరించేలా జాలి(మెష్) ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు. స్టేడియంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వెంటనే యోగా ప్రాంగణంలోనూ సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ 11వ తేదీన జోనల్ కమిషనర్ తో సహా సంబంధిత అధికారులతో కలిసి పీజేఆర్ స్టేడియం సందర్శిస్తానని, యోగ అభ్యాసకుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులు వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, యోగాభ్యాసకులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, మహిపాల్ రెడ్డి, పద్మ, సింహాచలం, సురేష్, శంకర్ పటేల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, బాల నాగరాజు, వెంకట్, మంజుల, రేవతి, రమ్య, లీలావతి, చైత్ర తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కు ప్రత్యేక క్యాంపు

ఈనెల 11 12 తేదీల్లో సింగరేణి కార్మికులు సద్వినియోగం చేసుకోగలరు

భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



భూపాలపల్లి, నేటిధాత్రి: ఈనెల 11, 12 తేదీల్లో కృష్ణాకాలనీ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహణ సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పెన్షనర్లు తమ పెన్షన్‌ను నిరంతరాయంగా పొందేందుకు అవసరమైన లైఫ్ సర్టిఫికెట్ ప్రక్రియను సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ క్యాంపులు 2026 నవంబర్ 11, 12 తేదీలలో కృష్ణాకాలనీ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించడం ద్వారా పెన్షనర్లు తమ ధ్రువీకరణ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చని వివరించారు. ప్రతి సంవత్సరం పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించడం పెన్షన్ చెల్లింపుల కొనసాగింపునకు తప్పనిసరి అని, ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.పక్యాంపులకు హాజరయ్యే పెన్షనర్లు తప్పనిసరిగా తీసుకురావాల్సిన వివరాలు ఆధార్ కార్డు. బ్యాంక్ పాస్‌బుక్. పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నంబర్.

4.ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్. కావున భూపాలపల్లి ఏరియా పరిధిలోని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లు పైన పేర్కొన్న పత్రాలతో నిర్ణీత తేదీల్లో ఈ క్యాంపులకు హాజరై తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కోరారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలి

ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వెలుగులు

చలపర్తి గ్రామంలో 'మా ఇంటి దీపావళి' వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్య శారద







నర్సంపేట, నేటిధాత్రి: రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని దుగ్గొండి మండలం చలవర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాల్లో 'మా ఇంటి దీపావళి' వేడుకలు వేడుకగా జరిగాయి. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోటగిరి ప్రేమలత--భాస్కర్, మమత--రవీందర్, కక్కెర్ల ఉమ--శ్రీనివాస్ కుటుంబాల ఇళ్లను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ప్రమిదల్లో దీపాలు వెలిగించారు. సంబరాల్లో పాల్గొని వారందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా, వారి జీవితాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు.ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్, ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ విష్ణు వర్ధన్ రెడ్డిలతో పాటు,స్థానిక సర్పంచ్ కోటగిరి భాస్కర్,సొసైటీ చైర్మన్ తోకల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగారావు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, రాష్ట్రా భివృద్ధే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి


ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం కూడలి వద్ద ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం ముందు కు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలుజరుపుకున్నారు. అదేవిధంగా స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత కాలం సేవలం దించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా చక్రపాణి, మారపెల్లి రవీందర్, వైనాల కుమార్, చిందం రవి, సాధు నాగరాజు, మడికొండ రాజు, అబ్బు ప్రకాశ్ రెడ్డి, కొమ్ముల భాస్కర్, శానం కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వరంగల్ ఉమ్మడి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు డిమాండ్



నర్సంపేట, నేటిధాత్రి: రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 79 మండలాల్లో 42 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితా శాస్త్రీయంగా లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు ఆరోపించారు. వరంగల్ జిల్లాలోని సంగెం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి పక్కన ఉన్న గీసుకొండను వదిలేశారు. అలాగే పర్వతగిరి మండలాన్ని ప్రకటించి వర్ధన్నపేటను వదిలేసారు. దుగ్గొండిని ప్రకటించి నల్లబెల్లి మండలాన్ని వదిలేశారు. ఒక్క హనుమకొండ జిల్లా తప్ప మిగతా జిల్లాలో ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో వర్షాభావం వల్ల వరి పంటలు ఎండిపోయాయి. పత్తి సరైన దిగుబడి రాలేదు. మొక్కజొన్న అంతంత మాత్రమే.ఇప్పటికే చెరువులు బావులు బోరు బావులలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. పంటలను కాపాడుటకు కాలువల ద్వారా చెరువులలో నీరు నింపుటకు ప్రభుత్వము కృషి చేయలేదు. విద్యుత్ లో వోల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. దీనికి తోడు ట్రూ అప్ పేరా ప్రజల నుండి 7635 కోట్ల రూపాయల వసూలుకు రాష్ట్ర ప్రభుత్వం డిస్కాం లకు అనుమతి ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో గ్రామీణ రైతులు కౌలు దారులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైంది. యాసంగి పంటలు పండే పరిస్థితి లేదు. వ్యవసాయ ఆధారిత పనులు చేసే ప్రజలు నగరాలకు వలస పోయే దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్ ను క్రాప్ హాలిడే గా ప్రకటించి మళ్లీ అలా అనలేదని బుకాయిస్తున్నది. ఈ యాసంగి సీజన్లో కేత్ బచావో పేరుతో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో సదస్సులతో కాలం వెళ్లబుచ్చుతున్నారు.ఇప్పటివరకు కరువు మండలాలుగా ప్రకటించిన గ్రామాలలో రైతులకు ప్రభుత్వపరంగా అందించాల్సిన పంట నష్టపరిహారము గత రుణాల వసులు నిలిపివేత వ్యవసాయ రుణాల పునర్నిర్మాణము పశుగ్రాసం మొదలగు చర్యలు ఇంతవరకు చేపట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రకటించి చేతులు దులుపుకుందని బాలరాజు పేర్కొన్నారు.ఈ ఖరీఫ్ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేలు,సాగు చేయని రైతులకు ఎకరానికి రూ.15 వేలు, కూలీలకు నెలకు రూ. 10 వేలతో పాటు గత బకాయిలను కూడా వెంటనే ఇవ్వాలని కరెంటు కోతలను ఎత్తివేసి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి ట్రూ ఆప్ రికవరీ అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చట్టాల అవగాహనే ఖైదీల పునరావాసానికి తొలి మెట్టు

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్

నర్సంపేట మహిళా జైలులో ఘనంగా న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవం!

మహిళా ఖైదీలకు ఉచిత న్యాయ సహాయంపై ప్రత్యేక అవగాహన సదస్సు

కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



నర్సంపేట, నేటిధాత్రి: చట్టాల అవగాహనే ఖైదీల పునరావాసానికి తొలి మెట్టు అని నర్సంపేట కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ అన్నారు.నేరాల నుంచి విముక్తి పొంది, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలనే ఉద్దేశంతో నర్సంపేట మహిళా ప్రత్యేక కారాగారంలో జైలు సూపరింటెండెంట్ ప్రవంతి అధ్యక్షతన మండల న్యాయ సేవాధికార సంస్థ (ఎంఎల్ఎస్సి) ఆధ్వర్యంలో న్యాయ సేవా విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ జైలర్ ప్రవంతితో కలిసి మహిళా ఖైదీల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



చట్టాలపై అవగాహనే రక్షణ కవచం: ఈ సందర్భంగా న్యాయమూర్తి మహమ్మద్ యూసఫ్ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన ఉండటం అత్యంత కీలకమని, ఇది ఎవరినైనా రక్షించే కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక లేమి కారణంగా న్యాయం పొందలేని పేదలకు, మహిళలకు చట్టబద్ధమైన సమాన న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.

ఉచిత న్యాయ సహాయంపై దిశానిర్దేశం:మహిళా ఖైదీలకు రాజ్యాంగం మరియు వివిధ చట్టాలు కల్పించిన ప్రత్యేక హక్కులు, కోర్టుల ద్వారా ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) పొందే పద్ధతుల గురించి న్యాయమూర్తి సమగ్రంగా వివరించారు. ఎవరికైనా న్యాయపరమైన సలహాలు కావాలంటే జిల్లా లేదా మండల న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించవచ్చని తెలిపారు. ఖైదీలు గతాన్ని విడనాడి, జైలు జీవితాన్ని ఒక ఆత్మపరిశీలన వేదికగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. సత్ప్రవర్తనతో మెలగుతూ పునరావాసం దిశగా అడుగులు వేయాలని, సమాజంలో మళ్లీ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ యూసఫ్ ఆకాంక్షించారు. జైలు సూపరింటెండెంట్ ప్రవంతి జైలులో ఖైదీల సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ రకాల మానసిక కార్యక్రమాల పట్ల వివరించారు. విజిటింగ్ అడ్వకేట్లు పి. సునీత, దివ్య మాట్లాడుతూ.. ఖైదీలకు చట్టపరంగా అందుబాటులో ఉండే బెయిల్ సదుపాయాలు, ఉచిత న్యాయవాది నియామకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఇతర న్యాయ ప్రతినిధులు మహిళా ఖైదీలు పాల్గొన్నారు.

రైతు బీమా రెన్యూవల్ లో కాంగ్రెస్ నిర్లక్ష్యం - రోడ్డున పడ్డ అన్నదాతల కుటుంబాలు

పేర్లు మార్చే మోజులో రైతుల ప్రాణాలతో చెలగాటమా? - ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నేత ప్రభాకర్ రెడ్డి ఫైర్

ఆగస్టు 14 తర్వాత చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.5 లక్షలు చెల్లించాలి - లేదంటే జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలే



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: రాష్ట్రంలో రైతు బీమా పథకం అమలుపై తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని, రెన్యూవల్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కుటుంబాలను గోస పెడుతోందని పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు."దేశానికి అన్నం పెట్టే రైతు కుటుంబంలో కుటుంబ పెద్ద చనిపోతే ఆ ఇంట్లో విషాదఛాయలు అలుముకుంటాయి. పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతాయి, అప్పుల వాళ్ళు ఇంటి ముందు నిలబడి వేధిస్తారు. అలాంటి కష్టకాలంలో ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం మాజీ సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన గొప్ప పథకమే రూ.5 లక్షల రైతు బీమా. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయినా సరే కేసీఆర్ ఎక్కడా రైతు బీమా, రైతు బంధు పథకాలను ఆపలేదు. ఎందుకంటే కష్టకాలంలోనే రైతుకు అండగా ఉండాలని ఆయన నమ్మారు. అదీ రైతుల పట్ల ఉండాల్సిన చిత్తశుద్ధి. మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపించాలి. అది ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదు" అని విమర్శించారు.

పథకాలకు పేర్లు మార్చుకుంటూ కాలయాపన..."మీకు నచ్చిన నాయకుల పేర్లు పథకాలకు పెట్టుకోండి, మాకు అభ్యంతరం లేదు. కానీ కేవలం ఇందిరమ్మ పేరు పెట్టాలనే ఉద్దేశంతో బీమా రెన్యూవల్ చేయకుండా తెలంగాణలో అమాయకపు బీద రైతులను గోస పెట్టడం దుర్మార్గం. మళ్ళీ కొత్త అప్లికేషన్లు తీసుకుంటామని చెప్పి ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. చనిపోయిన రైతు తిరిగి వచ్చి మళ్ళీ అప్లికేషన్ పెట్టుకుంటాడా? ఇది ముమ్మాటికీ రైతులను మోసం చేయడమే" అని మండిపడ్డారు.


రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు..."ఒకపక్క యాసంగి పంటలు వేయద్దు, కరెంట్ ఇవ్వలేమని ప్రభుత్వమే చెబుతోంది. మరి రోజురోజుకు పెరుగుతున్న రైతుల ఖర్చులు ఎలా భరించాలో చెప్పడం లేదు. రైతు బంధు ఇవ్వడం లేదు, రైతు బీమా రెన్యూవల్ చేయడం లేదు, బోనస్ ఇవ్వడం లేదు. ఇలా అన్ని విధాలా రైతులను మోసం చేస్తూ తాము రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు. కేసీఆర్ ను తిట్టడం తప్ప ఈ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదు" అని ఎద్దేవా చేశారు."దేశానికి అన్నం పెట్టే రైతుల ఉసురు, మరణించిన రైతు కుటుంబాల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా తగులుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఆగస్టు 14 తర్వాత మరణించిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వ ఖజానా నుంచే రూ.5 లక్షలు చెల్లించాలి. రైతు బీమాను వెంటనే రెన్యూవల్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తామని" నైనకంటి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జైపూర్‌లో ప్రజలకు తప్పని టాయిలెట్ల తిప్పలు!

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి

మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కరువు

మహిళలు,వృద్ధుల తీవ్ర ఇబ్బందులు



జైపూర్, నేటిధాత్రి: మండల కేంద్రమైన జైపూర్‌లో కనీస ప్రజా సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీవో ఆఫీస్, బ్యాంకులు,ప్రభుత్వ ఆసుపత్రి తదితర సేవలు జైపూర్‌లోనే ఉండటంతో నిత్యం వందలాది మంది ప్రజలు ఇక్కడికి వస్తుంటారు.అయితే,వారి అవసరాలకు అనుగుణంగా మండల కేంద్రంలో కనీసం పబ్లిక్ టాయిలెట్లు కూడా లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.?వివిధ కార్యాలయాల్లో పనుల నిమిత్తం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితుల్లో అత్యవసరంగా కాలకృత్యాలు తీర్చుకునేందుకు సరైన మరుగుదొడ్లు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.చిన్నపిల్లలతో వచ్చే మహిళలు ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.సులభ్ కాంప్లెక్స్ లేదా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయడం ద్వారా బహిరంగ మలవిసర్జనను నివారించడమే కాకుండా వరినరాల వరిశుభ్రతను కాపాడవచ్చని అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఆధునిక మరుగుదొడ్లు నిర్మించాలని, వాటి నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మంత్రి చొరవ తీసుకోవాలి... జైపూర్ మండల కేంద్రంలో ఎదురవుతున్న ఈ సమస్యపై రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి,పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయించి ప్రజల తిప్పలు తప్పించాలని కోరుతున్నారు.

తంగళ్ళపల్లి ఎంపీడీవో ఆఫీసులో ప్రజావాణి..



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో. పలు సమస్యలపై ఏదైనా అవకతవకల ఉన్నచో ఏమైనా సమస్యలు ఉంన చో తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేయవలసిందిగా స్థానిక ఎంపీడీవో రమేష్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఒకటి. రెవెన్యూ డిపార్ట్మెంట్కు ఒకటి. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కు ఒకటి వచ్చినట్టు అధికారులు తెలియజేశారు. అలాగే ప్రతివారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో. ప్రజలు పలు సమస్యలపై గ్రామంలో గాని ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించే విధంగా సంబంధితఅధికారులకు. సమాచార నిమిత్తం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ. ముఖ్యంగా ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని. సదురు మండల గ్రామాలప్రజలు. ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తు రూపంలో ఆన్లైన్ చేసి ఫిర్యాదు చేయవలసిందిగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. స్థానిక ఎంపీడీవో రమేష్. ఎం ఈ ఓ. రాజు. విద్యుత్ అధికారి మధుసూదన్. మండలంలోని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే గండ్ర సత్తన్నకు జన్మదిన శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్



భూపాలపల్లి, నేటిధాత్రి:

భూపాలవల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిప్పాల రాజేందర్ మాట్లాడుతూ..

గండ్ర సత్యనారాయణ రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ అనిల్, కావటి నరేష్, జంగిల్ రాజు, దుర్గారావు, చల్లగురుగుల సురేష్, బొక్క భాస్కర్, తోటకూరి గణేష్, రాకేష్ నాయక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట, నేటిధాత్రి: భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన రష్యన్ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని, మార్క్సిజమే మానవ సమస్యలకు ఏకైక పరిష్కారమని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. అక్టోబర్ విప్లవ 109వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంగడి సెంటర్‌లోని అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ విగ్రహం వరకు సాగింది. అనంతరం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, 1917లో రష్యాలో సాధించిన సోషలిస్టు విప్లవం ప్రపంచ పీడిత ప్రజలకు విముక్తి మార్గం చూపిందన్నారు. నేటికీ సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటాలకు ఆ విప్లవమే దిక్సూచిగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలపై పోరాడేందుకు ఎర్రజెండా శక్తులు, సామాజిక శక్తులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అమరజీవి ఓంకార్ ఆశయ సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, వంగల రాగసుధ, జిల్లా నాయకులు కేశెట్టి సదానందం, ఎల్లబోయిన రాజు, డివిజన్ నాయకులు జన్ను రమేష్, అనుమల రమేష్, నాగెల్లి భాస్కర్, పకిడే చందర్ రావు, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, గణిపాక బిందు, కళ్లేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చందిప్ప మరకత శివలింగ దర్శనానికి పోటెత్తిన భక్తజనం

శివనామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



శంకర్‌పల్లి, నేటిధాత్రి:

శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా మరకత శివలింగ దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శివలింగాన్ని దర్శించుకుప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తుల రాక పెరగడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.మరకత శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. శివనామస్మరణ, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి సంబరాలు..

మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో ఇందిరమ్మ ఇళ్లు..

డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అమరవాది, 9వ వార్డు పాత తిమ్మాపూర్ ప్రాంతాల్లో రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని



పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో చెన్నూరు నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 2,000కు పైగా ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. క్యాతనపల్లికి 100 ఇళ్లు మంజూరు కాగా, 25 ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని, రెండో విడతలో మరో 200కు పైగా ఇళ్లు మంజూరు చేయించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాముక శిరీష రమేష్, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మొట్టె సుధాకర్, పల్లె రాజు, బత్తుల వేణు, రాపాక రాజు, నర్ర శ్రీనివాస్, నాగుల రాజ్ కుమార్, బొద్దుల ప్రేమ్ సాగర్, వనం యాదగిరి, మస్కం సంపత్, కనకం వెంకటేశ్వర్లు, రాపాక పోషం, రామ్ సాయి, ఎర్రల శంకర్, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు

శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం కేంద్రంలోని కూడలి వద్ద భూపాలపల్లి నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పనిచేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు సత్తన్న జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు వైభవంగా



నిర్వహించారు. ఎమ్మెల్యే అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డీజే సౌండ్స్ మధ్య బాణ సంచా కాల్చుతూ డ్యాన్సులు చేసి సంబురా లు చేసుకున్నారు. అలాగే కేక్ కటింగ్, పండ్ల పంపిణీ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.ప్రజలతో మమేకమవుతూ నియోజ కవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్య ల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అందుకు భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించడంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చల్లా చక్రపాణి, బాసాని చంద్రప్రకాష్, మారపెల్లి రవీందర్, వైనాల కుమార్, చిందం రవి, శానం కుమారస్వామి, సాధు నాగరాజు, కొమ్ముల భాస్కర్, కట్టయ్య, సదానందం, శరత్, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధు లు, మాజీ ప్రజాప్రతినిధు లు, నాయకులు, అభిమా నులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జనం కోసం పుట్టుకొచ్చిన చత్రపతి... అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన వీరుడికి జన్మదిన శుభాకాంక్షలు!

నువ్వొక్కడివే పోరాడిన రోజు.. పంచభూతాలన్నీ ఒక్కటయ్యాయి..!

మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు – కేక్ కట్, పండ్ల పంపిణీ, టపాసుల మోత మొగుళ్లపల్లి నేటి ధాత్రిలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా, వండుగ వాతావరణంలో జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో



మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, శ్రేణులకు, ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆకాశం దద్దరిల్లేలా టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఏకైక వీరుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. “జనం కోసం పుట్టుకొచ్చిన చేతపని రేవంత్ రెడ్డి. ఆయన ఒక్కడే పోరాడిన రోజు పంచభూతాలన్నీ ఒక్కటై ఎదురొచ్చాయి. అయినా ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఒంటరి పోరాటంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన ధీరుడు” అని కొనియాడారు. పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి, ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉద్యోగాలు, ఆరు గ్యారంటీల అమలుతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని, ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు జిల్లా నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులుయూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్

కరకగూడెం, నేటిధాత్రి: ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వనతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ మలిదశ ఉద్యమంలో 2009 నుంచి 2026 వరకు నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తూ విద్యార్థుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, పేద విద్యార్థులు అనేక విద్యా సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని హాస్టల్స్,గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరడం, సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదని, పౌష్టికాహార లోపం కారణంగా విద్యార్థులు రక్తహీనత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధించాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సింగిల్ టీచర్ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయులను నియమించాలని ఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 13వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. ఏజెన్సీ విద్యకు న్యాయం చేయాలి.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి.. ఇదే ఎన్ ఎస్ ఎఫ్ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోగు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్, బాడిషా సువాస్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోగు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జిఎస్ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు



సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపేల్లి మల్లేష్

భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్

గవర్నర్‌ను కలిసిన ఎంపీ లక్ష్మణ్, రాణా ప్రతాప్ రెడ్డి



దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన భాజపా నేతలు

హైదరాబాద్/నర్సంపేట, నేటిధాత్రి: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత డాక్టర్ లక్ష్మణ్‌తో కలిసి వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గవర్నర్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకు వారు పూలబొకే అందించి, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని, ఈ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి, వర్తమాన అంశాలపై గవర్నర్‌తో వారు కొద్దిసేపు ముచ్చటించారు.

కార్తిక దీపోత్సవానికి నూనె క్యాన్లు అందజేత




గణపురం గౌడ సంఘం ఉపాధ్యక్షులు మచ్చిక శంకరయ్య వారసులు

గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చరిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఈ నెల 24న నిర్వహించే దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన గణపురం గౌడ సంఘం ఉపాధ్యక్షులు మచ్చిక కోమల శంకరయ్య గౌడ్ కుమారులు అజయ్ కుమార్ అమల కిరణ్ కుమార్ కావ్య శ్రీ రవికుమార్ అనిత అన్వేష్ శ్రీనీత నూనె క్యాన్లు ఆలయానికి అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయానికి నూనె కాన్లు అందజేసిన మచ్చిక వారసులకు కోటగుళ్లు కమిటీ కృతజ్ఞతలు తెలిపింది

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గండ్ర జన్మదిన వేడుకలు.

కేక్ కట్ చేసి రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..

చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్‌లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేక్ కట్ చేశారు అనంతరం కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.



అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ...భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని ఆ భగవంతుణ్ణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య సీనియర్ నాయకులు చిలుకల రాయకోమురు గూట్ల తిరుపతి గుమ్మడి శ్రీదేవి గడ్డం కొమురయ్య సర్పంచులు గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు కొడారి అశోక్ పర్లపెల్లి రవి కొడారి ఓదెలు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు జన్నె సురేష్ కర్రు లక్ష్మీ ప్రతాప్ రెడ్డి మటికి సుజాత రవీందర్ గాజే హేమలత అశోక్ నాయకులు బుర్ర శ్రీనివాస్ కొక్కుల సదానందం మెరుగు సంపత్ గుర్రపు తిరుపతి బుర్ర లక్ష్మణ్ కంచర్ల కిష్టయ్య ముద్దన నాగరాజు గ్రామశాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

గుండాల, నేటిధాత్రి: ఈనెల 15, 16, 17, 18 తేదీల్లో నల్గొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గుండాల మండల అధ్యక్షులు ఊకె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం గుండాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతాంగ హక్కులు వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా



సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తూ సాగుదారులకు అఖిల భారత కిసాన్ సభ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో 13 నెలల పాటు కొనసాగిన రైతు ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఈ 36వ జాతీయ మహాసభలకు ప్రతి గ్రామం నుంచి ఇంటికోమనిషి కదిలి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగా రాజేష్, కట్టే శేఖర్, ఇర్ప కన్నయ్య, ఈసం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక

ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో శ్రీపతి బాపురావు


జైపూర్, నేటిధాత్రి: జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఒక ఫిర్యాదు అందగా,అది రెవెన్యూ శాఖకు సంబంధించినదిగా అధికారులు



తెలిపారు.ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి,సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపురావు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజావాణిలో నేరుగా అధికారులకు అందజేసి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావు, మండల విద్యాధికారి బి.శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి సైదా,పశువైద్య సహాయ శస్త్రచికిత్సాధికారి డాక్టర్ ఏ.వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ బి.రాజ్‌కుమార్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.రాజమల్లయ్య,ఐకేపీ సీసీ శంకర్,హౌసింగ్ ఏఈ కాంక్ష, వీబీ-గ్రామ్‌జీ ఏపీవో బి.బాలయ్య,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన ఎస్.శ్రీకాంత్,మండల బీసీ సంక్షేమ అధికారి సుధాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన వరలక్ష్మి



కేయూక్యాంపస్, నేటిధాత్రి: కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్థికశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని మంద వరలక్ష్మికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ట డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మంద వరలక్ష్మి సోసియో ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ స్లిమ్ డ్వెల్లర్స్ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ డి. స్వరూప రాణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. హనుమకొండ జిల్లా, దామెర మండలం, ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ మంద వరలక్ష్మిని వలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

జాతీయ స్థాయి పోలీస్ క్రీడలకు మహిళా పోలీస్ క్రీడాకారుల ఎంపిక.

ఉత్తమ ప్రతిభ చూపి మంచి పేరు తేవాలి.. క్రీడాకారులను ప్రొత్సహస్తాం: జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

తెలంగాణ రాష్ట్ర ఐదవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో సత్తాచాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు

మహిళా వాలీబాల్ క్రీడలో ప్రథమ, మహిళా కబడ్డీ క్రీడ ద్వితీయ బహుమతి.

ఎస్పి నరసింహ ఐపిఎస్ ని కలిసిన క్రీడాకారులు

సూర్యాపేట, నేటిధాత్రి: వరంగల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు గత వారం జరిగిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఐదవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో సూర్యాపేట జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ చూపారు. పోలీస్ జోన్-5 తరపున వివిధ క్రీడా పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన జిల్లా పోలీస్ క్రీడాకారులు మహిళా వాలీబాల్‌లో ప్రథమ బహుమతి, మహిళా కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ని క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి క్రీడల్లో జోన్ 5 తరపున జట్టులో సూర్యాపేట జిల్లా పోలీసు క్రీడాకారులు ప్రతిభ చూపారని అభినందించారు. జోన్-5 మహిళా కబడ్డీ జట్టులో జిల్లాకు చెందిన మహిళా కానిస్టేబుళ్లు సీహెచ్. లత, ఎన్.దీపిక, ఎం.అనూష, ఎస్.కె. అనీఫా, ఈ. అరుంధతి, సీహెచ్. శిరీష . వాలీబాల్ జట్టులో జిల్లాకు చెందిన మహిళా కానిస్టేబుళు కే. లావణ్య, బి. ప్రియాంక, కే. దివ్యభారతి, కే. ప్రవల్లిక ప్రాతినిధ్యం వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. వీరి క్రీడా నైపుణ్యం, సమన్వయం, పట్టుదలతో జోన్-5 జట్టు పోటీల్లో బహుమతి సాధించింది అన్నారు. అలాగే ఈ కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ స్పోర్ట్స్ మీకు తెలంగాణ రాష్ట్రం తరపున జట్టుకు ఎంపిక చేయాలని అభినందించారు.



ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌కు జిల్లా క్రీడాకారుల ఎంపిక.... రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సూర్యాపేట జిల్లా పోలీస్ క్రీడాకారులు ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌కు ఎంపిక కావడం మరో విశేషం. మహిళా కబడ్డీ విభాగంలో సీహెచ్. లత, ఎన్. దీపిక, ఎం. అనూష, ఎస్.కె. అనీఫా తెలంగాణ రాష్ట్ర పోలీస్ జట్టు తరపున ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. ఈ పోటీలు వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్నాయి. అదేవిధంగా మహిళా వాలీబాల్ విభాగంలో కే. లావణ్య, బి. ప్రియాంక తెలంగాణ పోలీస్ జట్టు తరపున జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు వచ్చే నెలలో తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించనున్నారు.

మహిళా కోకో విభాగంలో కే. దివ్యభారతి తెలంగాణ రాష్ట్ర పోలీస్ జట్టు తరపున ఆల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు..... రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు సాధించడం, జాతీయస్థాయి పోలీస్ క్రీడలకు ఎంపిక కావడం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. రానున్న ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచి తెలంగాణ రాష్ట్రానికి, సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే పోలీస్ సిబ్బందికి శాఖాపరంగా తగిన ప్రోత్సాహకాలు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు క్రీడలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచుతున్న క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అడ్మిన్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ జానయ్య, కబడ్డీ టీం కోచ్ ఎస్సై రామచందర్ గౌడ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, వాలీబాల్ టీం కోచ్ కానిస్టేబుల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల విరాళం



పరకాల, నేటిధాత్రి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల గ్రంథాలయానికి పట్టణానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అకాడమిక్, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని సెమిస్టర్, పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పుస్తకాలు భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లయ్య మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి సహకరించిన వెంకటేశ్వర్లును అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ సమక్షంలో గ్రంథపాలకుడు డాక్టర్ జి. రాజేశ్వర్ కుమార్‌కు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ అలిశాల అశోక్, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి. రామకృష్ణ, డాక్టర్ బి. విజయపాల్ రెడ్డి, డాక్టర్ టి. కల్పన, డాక్టర్ టి. భీమ్ రావు, డాక్టర్ కే. జగదీష్ బాబు, ఆర్. ఈశ్వరయ్య, ఎస్. రాజశ్రీ, డాక్టర్ డి. సంజయ్ కుమార్, అలేఖ్య, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఘనంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు

- గణపురం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింత సేవ చేస్తూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు..



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2026–27 సంవత్సరానికి సంబంధించి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను మందమర్రి ఏరియాలో నిర్వహించనున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నవంబర్ 11, 12, 13 తేదీల్లో ఈ పోటీలు జరగనున్నాయి. రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంతో పాటు మందమర్రిలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పోటీల్లో సింగరేణి సంస్థకు చెందిన అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. సంస్థలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) సురేందర్ తెలిపారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

వరంగల్ ప్రభుత్వ బాలుర పరిశీలక గృహం లో
జాతీయ న్యాయ సేవల దినోత్సవం

- పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి ప్రతీక్ సిహాగ్.



వరంగల్, నేటిధాత్రి: సోమవారం నాడు జాతీయ న్యాయ సేవల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వరంగల్ లోని ప్రభుత్వ బాలుర పరిశీలక గృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి–న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ గృహంలోని బాలల చే కేక్ కట్ చేయించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ చట్టం సమానమైన అవకాశాలను, రక్షణను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక కారణాల వల్ల ఎవరూ కూడా న్యాయానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఉచిత న్యాయ సహాయ సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ముఖ్యంగా హోమ్‌లో ఉన్న బాలలు తమ తప్పులను సరిదిద్దుకుని, చట్టాలపై అవగాహన పెంచుకుని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా హోమ్‌లో ఉన్న బాలలకు న్యాయ విజ్ఞానం, వారి హక్కులపై విస్తృత అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా హోమ్‌లోని వసతులు, పరిశుభ్రత, బాలలకు అందుతున్న భోజన సదుపాయాలు మరియు వైద్య సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ, బాలల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్. సురేష్ మాట్లాడుతూ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా అర్హులైన ప్రతి నిరుపేదకు, ముఖ్యంగా జేజే యాక్ట్ (చిన్న పిల్లల న్యాయ చట్టం) పరిధిలోకి వచ్చే బాలలకు ఉచితంగా లీగల్ కౌన్సిల్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా కోర్టులలో ఉచిత న్యాయవాది సహాయం పొందేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. రజిని మాట్లాడుతూ, బాలల సంక్షేమం, మహిళల చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. హోమ్‌లోని బాలలు నిరాశకు లోనుకాకుండా, చదువుపై మరియు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. చట్టపరమైన సమస్యలు ఉన్నప్పుడు ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా ఉపయోగించుకోవాలో బాలలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోమ్ సూపరింటెండెంట్ శ్రీదేవి, సిబ్బంది, మరియు బాలలు పాల్గొన్నారు.

13 సంవత్సరాలుగా అన్నదానం
గొప్ప పుణ్యకార్యం..డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



కోదాడ, నేటిధాత్రి: నియమ నిష్ఠలతో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులకు గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13వ సంవత్సరం అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హాజరై నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ. . స్వార్థం లేని సేవ భావంతో స్వాములకు ఆకలి తీర్చడం దైవ సేవతో సమానమన్నారు. సమాజంలో దైవచింతన, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు స్వాములకు ఆకలి తీర్చే అన్నదాన సేవలు ప్రశంసనీయమన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి, వారి కుమారుడు ప్రమోద్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ అన్నదానంలో మొదటి రోజు దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గురుస్వాములు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.



- సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్


సూర్యాపేట, నేటిధాత్రి: ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి, రెవిన్యూ కి సంబందించి 24 దరఖాస్తులు, డిపిఓ 4, పిడి హౌజింగ్ 2, డిడబ్ల్యుఓ 3, డిఇఒ 4, డిఎంహెచ్వో 2, డిఆర్డిఓ 2, మిగిలిన 15 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈవో శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డీఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యుఓ నరసింహారావు, డిపిఓ యాదగిరి డిఐఈఓ సులోచన రాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

గణపురం మండల్ గ్రామ సర్పంచ్ ఫోరం ఎన్నిక



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలంలోని మెజారిటీ సర్పంచులు కలసి నిర్వహించినా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ మండల అధ్యక్షులు భూక్య సమ్మయ్య గౌరవ అధ్యక్షులు కటుకూరి రాధిక ఉపాధ్యక్షులు వీరమల్ల సంపత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్ కోశాధికారి పూజారి రాజేందర్ కార్యవర్గ సభ్యులు మిగతా మండల గ్రామ సర్పంచులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ రావు సీనియర్ కార్యకర్తలు ఎండి చోటేమియా విడిదినేని అశోక్ బోనాల రాజమౌళి కన్నె బోయిన కుమార్ మార్తా రమణయ్య పాల్గొన్నారు

భద్రతలేని కే జి వి బి పాఠశాల/ కళాశాల





- ప్రశ్నించిన తల్లిదండ్రులకే బెదిరింపులు


కేసముద్రం, నేటిధాత్రి: ఆడపిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాలి.. ప్రతిక్షణం వారి భద్రతను పర్యవేక్షించాలి.. ఇవీ ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు ఇచ్చే ఆర్భాటపు ఆదేశాలు! కానీ, కేసముద్రం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) మరియు జూనియర్ కళాశాలలో క్షేత్రస్థాయి పరిస్థితి చూస్తే గుండె గుభేల్మనాల్సిందే. వందలాది మంది అపరిచిత వ్యక్తులు నిత్యం తిరిగే వాతావరణం పక్కనే ఉన్నా.. కనీస బాధ్యత లేకుండా ప్రధాన రక్షణ ద్వారం (గేటు)ను ఏకంగా మూడు గంటల పాటు బార్లా తెరిచి ఉంచి ఘోర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. చుట్టూ ఎంతో మంది కార్మికులు.. లోపల ఆడపిల్లలు! మహమూద్ పట్నం గ్రామ శివారులో కస్తూర్బా కళాశాల కాంపౌండ్ గోడను ఆనుకునే ప్రస్తుతం ఒక భారీ గోదాం నిర్మాణం జరుగుతోంది. అక్కడ నిత్యం ఎంతో మంది గుర్తుతెలియని వ్యక్తులు, కూలీలు, లారీ డ్రైవర్లు రాకపోకలు సాగిస్తున్నారు. ఇంతటి అత్యంత సున్నితమైన ప్రాంతంలో కనీస నిఘా పెట్టాల్సింది పోయి, సిబ్బంది గేటు తీసి పాఠశాలలో ఎవరూ లేరు అన్నట్టుగా తెరిచి పడేశారు. ఒకవేళ ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి చొరబడినా, లేదా తెలవక ఆడపిల్లలు బయటకు వచ్చి రోడ్డు ప్రమాదాల బారిన పడినా జరిగే దారుణానికి కారకులు ఎవరు? ఎవరు బాధ్యత వహిస్తారు? అని ఒక్క తండ్రి ఇప్పుడు భయంతో వణికిపోతున్నాడు.

ప్రశ్నిస్తే బెదిరింపులా? సిబ్బంది బరితెగింపు!... స్కూల్ వర్కింగ్ డేస్ లో నెక్కొండ మండలం, రేసులపాడు తండాకు చెందిన బాదావత్ బాలు అనే తండ్రి తన బిడ్డను చూడడానికి ఎంతో ఆశతో కళాశాలకు వచ్చారు. అక్కడ మూడు గంటలుగా గేటు తీసి ఉండడం, ఎవరైనా పిల్లలు రోడ్డు కి వెళ్తే వచ్చే వెహికల్ ద్వారా ఏమన్నా ప్రమాదం జరిగిన, పక్కనే భారీ గోదాం నిర్మించే అపరిచిత వ్యక్తులు మరి ఎవరైనా తెలిసి తెలవని ఆవేశంలో జరిగిన సంఘటనలు నిదర్శనంగా వచ్చి ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఏం చేస్తారు అని ఆయన సిబ్బందిని బాధ్యతాయుతంగా ప్రశ్నించారు. పిల్లలకు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు? అని నిలదీశారు. దీనికి తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పాల్సిన కళాశాల సిబ్బంది, అహంకారంతో ఊగిపోయారు. అత్యంత ఘాటుగా, దురుసుగా ప్రవర్తిస్తూ.. ఏం చేసుకుంటావో చేసుకో.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అంటూ సదరు తండ్రిని, ఆ విద్యార్థినిని తీవ్రంగా బెదిరించారు. ఒక ప్రభుత్వ విద్యాసంస్థలో జీతాలు తీసుకుంటూ, పిల్లల రక్షణను గాలికొదిలేసి, ప్రశ్నించిన తల్లిదండ్రులపైనే ఇలాంటి మాటలు మాట్లాడడం వారి నిర్లక్ష్య పరాకాష్టకు అద్దం పడుతోంది.

అధికారులారా.. తక్షణమే స్పందించండి, కఠిన చర్యలు తీసుకోండి!... ఇలాంటి నిర్లక్ష్యపు సిబ్బందిని అలాగే వదిలేస్తే హాస్టళ్లలో ఉండే ఆడపిల్లల ప్రాణాలకు రక్షణ ఎక్కడిది? ఈ ఘోర ఉదంతంపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించాలి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసిన ఆ సిబ్బందిపై తక్షణమే కఠినమైన యాక్షన్ (క్రమశిక్షణా మరియు చట్టపరమైన చర్యలు) తీసుకోవాలి. ప్రతి ఒక్క తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా, పిల్లలను ప్రతిక్షణం కంటికి రెప్పలా కాపాడేలా ఇక్కడ భద్రతను కట్టుదిట్టం చేయాలని బాధితుడు మరియు విద్యార్థి సంఘాలు అత్యంత ఘాటుగా డిమాండ్ చేస్తున్నాయి.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ, దొమ్మటి అర్జున్ లు తాము 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి. తీశామని, ఇట్టి మొత్తాన్ని 2022లో ప్రభుత్వం అమలు చేసిన జి.ఓ.59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63 విస్తరణలో తన భూమి, గదులు పోతున్నాయని, పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇండ్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి – లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని, తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి రూ. 15 లక్షల ప్రమాద బీమా: తొగర్రాయి సర్పంచ్ వినూత్న నిర్ణయం

- రూ. 750 లకే 15 లక్షల బీమా సౌకర్యం....
- పోస్టల్ ఇన్సూరెన్స్ తో ఉద్యోగులకు కొండంత అండ...
- సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య చొరవ పై సర్వత్ర హర్షం...



కోదాడ, నేటిధాత్రి: తొగర్రాయి గ్రామపంచాయతీ సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య సరికొత్త ముందడుగు వేశారు. నిరంతరం ప్రజల కోసమే శ్రమిస్తూ కనీస రక్షణ లేని పంచాయతీ కార్మికులు, సిబ్బంది కోసం ప్రత్యేక ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించారు. ఇందుకోసం పోస్టల్ డిపార్ట్మెంట్ తో చేతులు కలిపిన సర్పంచ్.. కేవలం రూపాయలు 750 లకే రూపాయలు 15 లక్షల ప్రమాద భీమా వర్తించేలా పాలసీలను సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అతి తక్కువ ప్రీమియంతో భారీ ఆర్థిక భద్రత కల్పించినందుకు పంచాయతీ ఉద్యోగులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం మండల వ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమరబోయిన ఉమామహేశ్వరి, గ్రామ కార్యదర్శి నరేందర్ రెడ్డి, బిల్ కలెక్టర్ కరుణాకర్, (బిపిఎం) చింతల రాకేష్, ఐబిసి కందుకూరి స్వరూప మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందడి



నెక్కొండ, నేటిధాత్రి: నిరుపేద కుటుంబం సొంతింటి కల సాకారమై కొత్త ఇంట్లో వెలిగిన దీపాల మధ్య దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రాధాన్యతను ఈ వేడుక చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుమల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ అశోక్ , మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్ల శ్రీపాల్‌రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉప సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం శ్రావణి ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఎస్‌కే షబ్బీర్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాదటి శ్రీనివాస్, రావుల మహిపాల్‌రెడ్డి, కృష్ణారావు, చల్ల పాపిరెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శల పర్యటన


- బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన గండ్ర వెంకట రమణా రెడ్డి
  – పలు గ్రామాల్లో పర్యటించి పరామర్శ
- పర్లపల్లి, కొరికిశాల, చింతలపల్లి గ్రామాల్లో గండ్ర పర్యటన – అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదివారం మొగుళ్లపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మొదట మొగుళ్లపల్లి మండల మాజీ జడ్పీటీసీ, పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య గారి నివాసానికి వెళ్లారు. ఇటీవల మరణించిన ఆయన మాతృమూర్తి కీ.శే జోరుక లక్ష్మీ గారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సదయ్య గారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం కొరికిశాల గ్రామానికి వెళ్లారు. గ్రామ మాజీ సర్పంచ్ దానవేన రాములు గారి కుమారుడు కీ.శే జశ్వంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వారి నివాసానికి వెళ్లి జశ్వంత్ చిత్రపటం వద్ద నివాళులర్పించి, రాములు గారి కుటుంబాన్ని పరామర్శించారు. అకాల మరణం చాలా బాధాకరమని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం చింతలపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామ వాస్తవ్యులు రఘుశాల శ్రీను గారు కాలికి శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎఅదే గ్రామానికి చెందిన బుస్సా తిరుపతి గారి ఇళు ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది. వారిని కలిసి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. చింతలపల్లి గ్రామానికి చెందిన కీ.శే చంద్రగిరి సారయ్య గారు ఇటీవల మరణించగా, వారి నివాసానికి వెళ్లి చిత్రపటం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కష్టంలో అండగా ఉంటా – గండ్ర: సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ "కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటా. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నాననే భరోసా ఇచ్చేందుకే ఈ పర్యటన" అని తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట మండల నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కాఫీతో గుండెకు రక్ష



మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

ఆరోగ్యమే మహాభాగ్యం..

ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

1. శరీరానికి చలవ:

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

2. శక్తినిచ్చే పవర్‌హౌస్:

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

3. రోగనిరోధక శక్తి పెంపు:

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

4.జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

5. చర్మ సౌందర్య:

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

6. మునగాకుతో విటమిన్ సి:

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

7. మిరియాలతో మునగాకు:

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

మునగ ఆకును ఎలా తీసుకోవాలి?



వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది

గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

వెల్లుల్లితో ఎన్ని లాభాలో..
విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠ సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.



ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బనం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

ఔషధంలా తినాలి!

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

అమృతమే కానీ...

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్ట్ పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదిం చలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

– డా. జి వి పూర్ణచందు, 9440172642

పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



రేవంత్ వ్యూహం..తెలంగాణకు సువర్ణావకాశం

INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

డిసెంబర్ గ్లోబల్ సమ్మిట్‌తో రేసులో నిలిచిన తెలంగాణ!





మొదటి పేజీ తరువాయి

ఎందుకని ఇంతటి ఆశాభావం?

రాబోయే రోజుల్లో భారత స్టాక్ మార్కెట్లలోకి సుమారు 115 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9.6 లక్షల కోట్ల) విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అంతర్జాతీయ ఆర్థిక దిగ్గజాలు అంచనా వేస్తున్నాయి. అమెరికాలో ఐటీ కంపెనీల మార్కెట్ ఒడిదుడుకులు (ఏఐ బబుల్ ఆందోళన లు) ఎదుర్కొంటున్న తరుణంలో, గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థలైన జెపి మోర్గాన్ మరియు బ్యాంక్ ఆఫ్‌అమెరికా (బీఓఎఫ్ఏ) భారతదేశ ఆర్థిక వృద్ధిపై అత్యంత సానుకూల నివేదికలను ఇచ్చాయి. ప్రస్తుతం అంతర్జాతీయ ఇన్వెస్టర్లు ప్రపంచవ్యాప్తంగా తమ పెట్టుబడులను పున్నసమీక్షించుకుంటు న్నారు. ఈ క్రమంలో భారత మార్కెట్లో గ్లోబల్ ఇన్వెస్టర్ల వాటా వారి సాధారణ బెంచ్‌మార్క్ స్థా యిల కంటే తక్కువగా ఉంది. ఒకవేళ ఈ విదేశీ ఇన్వెస్టర్లు అంతర్జాతీయ మార్కెట్లలోని ఐటీ సె క్టార్ నుండి తప్పుకుని, తమ పెట్టుబడులను భారతదేశంలో సాధారణ స్థాయికి పెంచితే, ఆ నిధుల ప్రవాహం సుమారు 115 బిలియన్ డాలర్లకు చేరుతుందని బ్రోకరేజ్ సంస్థలు లెక్కగట్టా యి. అమెరికా మార్కెట్లు ప్రస్తుతం ఏఐ పెట్టుబడుల బబుల్ భయాలతో వణుకుతుంటే, భారతదేశం గ్లోబల్ ఏఐ ఇన్వెస్ట్‌మెంట్ సైకిల్‌కు చాలా తక్కువగా ఎక్స్‌పోజ్ అయ్యి ఉందని బ్యాంక్ ఆఫ్ అమెరికా పేర్కొంది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఎలాంటి పతనం వచ్చినా భారత్ సుర క్షితంగా ఉ ంటుంది. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం భారతదేశానికి పెద్ద ప్లస్ పాయింట్. ఇది దేశీయ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి, కార్పొరేట్ లాభాలను పెంచుతుంది. జెపి మోర్గాన్ నివేదిక ప్రకారం, రాబోయే రోజుల్లో వచ్చే పెట్టుబడులు ప్రధానంగా భారతీయ బ్యాంకింగ్ రంగం మరియు రియల్ ఎస్టేట్ రంగాల్లోకి భారీగా వెళ్లనున్నాయి. ఈ గ్లోబల్ సెంటిమెంట్‌కు తోడు, దేశీయంగా వివిధ రాష్ట్రాలు కూడా భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, కర్ణాటక రాష్ట్రం తన గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ ద్వారా పునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు మరియు ఆటోమొబైల్ రంగాలలో సుమారు 115 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలను దక్కించుకుంది. మొత్తంగా చూస్తే, గ్లోబల్ ఇన్వెస్టర్ల దఅష్టిలో ప్రస్తుతం చైనా, అమెరికా మార్కెట్ల కంటే భారత మార్కెట్ అత్యంత సురక్షితమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది.

అమెరికాలో ఏఐ బబుల్ ఎందుకు బద్దలైంది?

గత కొన్ని ఏళ్లుగా అమెరికా మార్కెట్లలో మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, ఆల్ఫాబెట్ వంటి టెక్ దిగ్గజా లు కఅత్రిమ మేధ (ఏఐ) సృష్టించిన హైప్ వల్ల విపరీతమైన లాభాలను ఆర్జించాయి. అయితే ఇటీవల ఈ పరిస్థితి ఒక్కసారిగా మారింది. ఏఐ మౌలిక సదుపాయాల (డేటా సెంటర్లు, చిప్స్, విద్యుత్ శక్తి) కోసం కంపెనీలు వందల బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, దానికి తగ్గట్టుగా ఆదాయం రావడం లేదనే ఆందోళన ఇన్వెస్టర్లలో పెరిగింది. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాల తర్వాత, అక్కడ డేటా సెంటర్ల అభివృద్ధిపై మరియు ఏఐ నియంత్రణలపై కఠిన నిబంధనలు వచ్చే అవకాశం ఉందనే భయాలు మొదలయ్యాయి. కేవలం ఒకే రోజులో (నవంబర్ 5 న) అమెరికా నాస్‌డాక్ 5.5% కుప్పకూలింది. దీనివల్ల అమెరికా మార్కెట్లలో ఏకంగా 2.5 నుండి 3.2 ట్రిలియన్ డాలర్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయిం ది. అమెరికా టెక్ మార్కెట్ కుప్పకూలడంతో ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా పడింది. టెక్నాలజీ మరియు సెమీకండక్టర్ రంగాలపై ఎక్కువగా ఆధారపడిన దక్షిణ కొరియా (కోస్పి 9% పతనం), చైనా (స్టార్ 50 ఇండెక్స్ కుప్పకూలింది), యూరప్ మార్కెట్లలో అమ్మకాల సునామీ సృష్టించబడింది.

చైనాలో 3.5 ట్రిలియన్ డాలర్ల సంపద ఆవిరి (సుమారు రూ.329లక్షల కోట్లు!)

చైనా స్టాక్ మార్కెట్ ఇటీవల తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంది. గత మే నెలలో ఉన్న గరిష్ట స్థాయి నుండి చైనా మెయిన్‌ల్యాండ్ మార్కెట్ల నుండి సుమారు 3.5 ట్రిలియన్ డాలర్ల (భారత క రెన్సీలో దాదాపు రూ. 329 లక్షల కోట్ల) ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. భారతదేశ వార్షిక జీడీపీ విలువ (సుమారు వి4.15 ట్రిలియన్ డాలర్లు) తో పోలిస్తే, చైనా మార్కెట్ కోల్పోయిన ఈ నష్టం భారతదేశ మొత్తం ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో దాదాపు 84% కి సమానం. ఈ మొత్తం నష్టంలో అత్యధిక ప్రభావం చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్ మరియు చిప్ తయారీ కంపెనీలపైనే పడింది. చైనాలోని టాప్ ఏఐ, చిప్ కంపెనీలతో కూడిన ఈ ఇండెక్స్ కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే (జూలై గరిష్టం నుండి) ఏకంగా 40% పడిపోయింది. దీనివల్ల కేవలం స్టార్ 50 ఇండెక్స్ నుంచే సుమారు వి480 బిలియన్లు (దాదాపు రూ. 45 లక్షల కోట్లు) తుడిచిపెట్టుకుపోయాయి. చైనాకు చెందిన ప్రముఖ రోబోటిక్స్ సంస్థ 'యునిట్రీ', గ్రాఫిక్స్/చిప్ కంపెనీలు 'మెటాఎక్స్', 'మూర్ థ్రెడ్స్' వంటి ప్రముఖ ఏఐ ఆధారిత కంపెనీల షేర్లు 50% నుండి 85% వరకు ఘోరంగా పడిపోయాయి. చైనా స్టాక్ మార్కెట్ ప్రధాన సూచీ అయిన సీఎస్?ఐ 300 (భారతదేశ నిఫ్టీ 50 లాంటిది) అక్టోబర్ చివరి నాటికి వరుసగా 12 వారాల పాటు నష్టాల్లోనే ముగిసింది. 2005 లో ఈ ఇండెక్స్ ప్రారంభమైనప్పటి నుండి ఇంత సుదీర్ఘకాలం పాటు (12 వారాలు) వరుసగా నష్టపోవడం ఇదే మొదటిసారి. అమెరికా తరహాలోనే చైనా కంపెనీలు కూడా ఏఐ మౌలిక సదుపాయాలు మరియు హ్యూమనాయిడ్ రోబోల తయారీపై భారీగా నిధులు గుమ్మరించాయి. అయితే, వీటికి మార్కెట్లో ఆశించిన స్థాయిలో కస్టమర్లు మరియువాణిజ్యపరమైన ఆదాయం రాకపోవడంతో ఇన్వెస్టర్లలో భయాలు మొదలయ్యాయి. చైనీస్ టెక్నాలజీ, సెమీకండక్టర్ ఎగుమతులపై అమెరికా విధించిన కఠినమైన ఆంక్షలు మరియు నిబంధన లు చైనా ఏఐ రంగాన్ని కోలుకోలేని దెబ్బతీశాయి. చైనాలోనే అంతర్గతంగా వినియోగదారుల డిమాండ్ మందగించడం, రియల్ ఎస్టేట్ రంగంలో సంక్షోభం కూడా దీనికి తోడయ్యాయి. ఈ భారీ నష్టాల నుండి మార్కెట్లను రక్షించడానికి మరియు షేర్ల పతనాన్ని అడ్డుకోవడానికి చైనా సెం ట్రల్ బ్యాంక్ ఇటీవల సుమారు 15 బిలియన్ డాలర్ల ప్రత్యేక ప్యాకేజీని మరియు టెక్ కంపెనీలకోసం 'షేర్ బైబ్యాక్' ఆఫర్లను ప్రకటించినప్పటికీ, మార్కెట్లలో ఇంకా కోలుకునే సూచనలు కని పించడం లేదు. ఇదిలావుండగా చైనాలో అంతర్గత వినియోగం పడిపోతుంటే, భారతదేశంలో మాత్రం మధ్యతరగతి జనాభా పెరగడం వల్ల దేశీయ డిమాండ్ అద్భుతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు అనుసరించే ఎంఎస్‌సీఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్ (ఎంఎస్‌సీఐ ఈఎం ఇండెక్స్) లో చైనా వాటాను నిరంతరం తగ్గిస్తూ, భారతదేశ వాటాను పెంచుతున్నారు. దీనివల్ల అంతర్జాతీయ ఇండెక్స్ ఫండ్స్ చైనాలో షేర్లను అమ్మి, ఆటోమేటిక్‌గా భారతీయ షేర్లలో పెట్టుబడులుపెట్టాల్సి వస్తోంది. చైనా ప్రభుత్వం తన దేశంలోని టెక్ దిగ్గజాలపై (ఉదాహరణకు ఆలిబాబా, టెన్సెంట్ వంటి కంపెనీలపై) విధిస్తున్న ఆకస్మిక కఠిన నిబంధనలు, ఆంక్షల వల్ల అంతర్జాతీయ ఇన్వెస్టర్లలో ఒక రకమైన అభద్రతాభావం ఏర్పడింది. దీనికి భిన్నంగా భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పారదర్శకమైన సెబీ నిబంధనలు ఉండటం విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.

మనదేశంలో విదేశీ పెట్టుబడుల జోరు

ప్రపంచవ్యాప్తంగా టెక్ షేర్లలో అనిశ్చితి నెలకొన్న సమయంలో, భారతీయ స్టాక్ మార్కెట్ (దలాల్ స్ట్రీట్) వైపు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐలు) చూపు మళ్లింది. కేవలం ఒక్క వారంలోనేవిదేశీ ఇన్వెస్టర్లు సుమారు ?45,960 కోట్లను భారత ఈక్విటీల్లోకి పంప్ చేశారు. దీనికి గల ముఖ్య కారణాలీవిధంగా వున్నాయి. అమెరికా, చైనా వంటి దేశాల్లో ఏఐ రంగం ఒడిదుడుకుల ను ఎదుర్కొంటుండటంతో, గ్లోబల్ ఫండ్స్ తమ పెట్టుబడులను సురక్షితమైన, స్థిరమైన వఅద్ధి ఉన్న భారతదేశం వైపు మళ్లిస్తున్నాయి. భారతదేశంలో బలమైన ఆర్థిక వృద్ధి ఉండటం, ఇటీవలే భారీ ప్రీమియంతో లిస్ట్ అయిన 'జియో ప్లాట్‌ఫార్మ్స్' వంటి కంపెనీలు విదేశీ ఇన్వెస్టర్లను విపరీతంగా ఆకర్షించాయి. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్ సీ బ్యాంక్, ఎస్‌బీఐ వంటి దిగ్గజ బ్యాంకింగ్ షేర్లలో భారీ కొనుగోళ్లు జరగడం వల్ల దేశీయ సూచీలు లాభాల బాట పట్టాయి. విదేశీ పెట్టుబ డులను మరింత ఆకర్షించడానికి లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ) ట్యాక్స్‌ను తొలగించే అవకాశం ఉందంటూ సెబీ చేసిన సిఫార్సులు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. 2026 సంవత్సరం మొదటి సగభాగంలో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ నుండి పెద్ద మొత్తంలో డబ్బును ఉపసంహరించుకున్నారు. కానీ ఈ 'ఏఐ బబుల్ పతనం' తర్వాత గ్లోబల్ మార్కెట్ల లో వచ్చిన మార్పుల వల్ల తిరిగి భారతదేశంలోకి పెట్టుబడులు రావడం ప్రారంభమైంది. ఈ పరిణామం తక్కువ కాలం మాత్రమే ఉంటుందా లేదా దీర్ఘకాలం కొనసాగుతుందా అనేది ముడిచ ముడు ధరలు మరియు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే యుఎస్‌లో డెమోక్రాట్లు ఆధిపత్యం సాధించిన నేపథ్యంలో, తాత్కాలికంగా జనవరి లోగా ట్రంప్ ఇరాన్‌పై దాడులు చేసినా, తర్వాతైనా చర్చలకు దిగిరాక తప్పదు. డమోక్రాట్లు ఇరాన్‌తోయుద్ధాన్ని సమర్థించడంలేదు. ఇది జరిగే అవకాశాలు నూటికి నూరుశాతం కనిపిస్తున్న తరుణంలో, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టే అవకాశాలే అధికం.

తెలంగాణకు సువర్ణావకాశం

ప్రపంచ మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న (ముఖ్యంగా అమెరికాలో ఏఐ బబుల్ ఆందోళనల కారణంగా టెక్ రంగాలు పతనమవుతున్న) ప్రస్తుత తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం డి సెంబర్ 7–9 తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026'ను నిర్వహించడం వ్యూహాత్మ కంగా రాష్ట్రానికి ఒక సువర్ణావకాశం. ఆర్థిక శాస్త్రంలో "రొటేషన్ ఆఫ్ క్యాపిటల్" (పెట్టుబడుల మళ్లింపు) అనే సిద్ధాంతం ఉంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి ఏర్పడిన ప్పుడు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లు రిస్క్ ఎక్కువగా ఉన్న మార్కెట్ల నుండి తప్పుకుని సురక్షితమైన, స్థిరమైన వఅద్ధి రేటు ఉన్న ప్రత్యామ్నాయాల వైపు చూస్తారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సదస్సు ద్వారా రాష్ట్రానికి చేకూ రే ప్రధాన ప్రయోజనాలు ఈవిధంగా వుండనున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ ఫండ్స్ అమెరికామరియు చైనా మార్కెట్లలోని ఐటీ/టెక్ సెక్టార్ నుండి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నాయి. జెపి మోర్గాన్ వంటి గ్లోబల్ సంస్థల అంచనా ప్రకారం, ఈ నిధులు భారత్ వైపు మళ్లను న్నాయి. ఈ సరిగ్గా అదే సమయంలో తెలంగాణ తన వ్యాపార అనుకూల వాతావరణాన్ని గ్లోబల్ఇన్వెస్టర్ల ముందు ప్రదర్శించడం వల్ల, ఆ మళ్లుతున్న పెట్టుబడులలో సింహభాగాన్ని హైదరాబాద్ ఆకర్షించే అవకాశం ఉంది. అమెరికా మార్కెట్ల పతనానికి ప్రధాన కారణం ఏఐ రంగంలో పెట్టిన పెట్టుబడులకు తగిన ఆదాయం రాకపోవడమే. తెలంగాణ ప్రభుత్వం ఈ సదస్సును కేవలం ఐటీ రంగం చుట్టూనే కాకుండా, అంతర్జాతీయంగా ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఇతర కీలక రంగాలపై డిజైన్ చేసింది. సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక 'రక్షా ఎక్స్‌పో' ద్వారా అంతర్జాతీయ రక్షణ రంగ తయారీ సంస్థలను ఆకర్షిస్తున్నారు. గ్లోబల్ మార్కెట్లతో సంబంధం లేకుండా ఈ రంగానికి ఎప్పుడూ స్థిరమైన డిమాండ్ ఉ ంటుంది. గ్లోబల్ మార్కెట్ సంక్షోభాల వల్ల ప్రభావి తం కాని ఏకైక రంగం ఫార్మా. భారతదేశపు ఫార్మా రాజధానిగా ఉన్న తెలంగాణ (40% వాటా), గ్లోబల్ ఇన్వెస్టర్లకు అత్యంత నమ్మకమైన వేదికగా మారుతోంది. కేవలం సాఫ్ట్‌వేర్‌పైనే కాకుండా హార్డ్‌వేర్, సెమీకండక్టర్ల తయారీ (ఫ్యాబ్ సిటీ)కి ప్రాధాన్యత ఇస్తుండటం ఇన్వెస్టర్లకు భరోసా నిస్తుంది. మార్కెట్లు విపరీతమైన లాభాల్లో ఉన్నప్పుడు అంతర్జాతీయ కంపెనీల షేర్ ధరలు ఆకా శంలో ఉంటాయి. కానీ మార్కెట్లు తగ్గుముఖం పట్టినప్పుడు, ఇన్వెస్టర్లు తమ నగదును దీర్ఘకాలిక భౌతిక ఆస్తులలో లేదా దీర్ఘకాలిక ప్రభుత్వ ప్రాజెక్టులలో పెట్టుబడిగా పెట్టడానికి ఇష్టపడతా రు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 30 వేల ఎకరాల 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ ఈ రకమైన దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు (ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్) ఒక అద్భుతమైన వేదికగా నిలవనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులపై పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ నిధులు సిద్ధంగా ఉన్నాయి. ఈ సదస్సులో భాగంగా డిసెంబర్ 8న ప్రత్యేకంగా నిర్వహించబోయే 'తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్' ద్వారా పర్యావరణ అనుకూల, నెట్-జీరో ప్రాజెక్టులకు సంబంధించిన పెట్టుబడులను రాబట్టడానికి తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులువేస్తోంది. ఆర్థిక మందగమనం లేదా మార్కెట్ల ఒడిదుడుకుల సమయంలోనే నిజమైన ఇన్వెస్టర్లు భవిష్యత్తు వఅద్ధి కోసం పునాదులు వేసుకుంటారు. కాబట్టి గ్లోబల్ మార్కెట్లు కుదేలవుతున్న ఈ తరుణంలోనే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఇన్వెస్టర్ల పెట్టుబడులకు భద్రత మరియు వఅద్ధిపై ఇస్తున్న వ్యక్తిగత హామీ అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పటిష్టం చేస్తుంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రోడ్‌మ్యాప్‌కు ఇది ఖచ్చితంగా ఒక బలమైన ఊతాన్ని ఇస్తుంది.

వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

డిసెంబర్ 7 నుండి 9 వరకు హైదరాబాద్‌లో జరగబోయే 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026' కేవలం ఒక సాధారణ సదస్సు మాత్రమే కాదు, అంతర్జాతీయ ఆర్థిక మార్పులను తట్టుకుని, పెట్టుబడులను రాబట్టేలా ప్రభుత్వం ఒక ముందస్తు ప్రణాళికతో అడుగులు వేస్తోంది. ప్రస్తు తం అంతర్జాతీయంగా ఐటీ మరియు కఅత్రిమ మేధ (ఏఐ) రంగాలు ఎదుర్కొంటున్న అనిశ్చితిని ప్రభుత్వం గమనించింది. అందుకే కేవలం సాఫ్ట్‌వేర్ రంగంపైనే ఆధారపడకుండా, రాష్ట్ర ఐటీ, పారిశ్రామిక విధానాలను ప్రస్తుత గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా మార్చుతున్నట్లు ముఖ్యమంత్రిఏ. రేవంత్ రెడ్డి స్వయంగా స్పష్టం చేశారు. ఇన్వెస్టర్లకు నష్టం రాని విధంగా పాలసీలను డిజైన్ చేస్తున్నారు. గ్లోబల్ మార్కెట్ల ఒడిదుడుకుల వల్ల రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ఆగకూడదనే ఉద్దే శంతో ప్రభుత్వం 14 విభిన్న పారిశ్రామిక రంగాలను గుర్తించింది. ఒక రంగంలో మందగమనంఉన్నా, మిగిలిన రంగాలు ఆర్థిక వ్యవస్థను కాపాడతాయి. ఐటీతో పాటు డిఫెన్స్ (రక్షా ఎక్స్పో), లైఫ్ సైన్సెస్, (గ్రీన్ ఎనర్జీ (క్లైమేట్ కాంక్లేవ్) మరియు అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు ఈ సదస్సులో సమాన ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలు అంతర్జాతీయ మార్కెట్‌పరిస్థితుల వల్ల ఎంతవరకు క్షేత్రస్థాయిలోకి వచ్చాయి, వాటి పురోగతి ఏంటి అనే అంశంపై స మగ్ర నివేదిక సమర్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే అధికారులను ఆదేశించారు. విదేశీ కంపెనీల ఆర్థిక లభ్యత మరియు అంతర్జాతీయ సవాళ్లను అధ్యయనం చేయడానికి ఇది తోడ్పడుతోంది. గ్లోబల్ మార్కెట్లు కుప్పకూలుతున్నప్పుడు ఇన్వెస్టర్లు భద్రతను కోరుకుంటారు. దీన్ని అధ్యయనం చేసిన ప్రభుత్వం, సదస్సు కర్టెన్ రైజర్ వేదికగా విదేశీ ఇన్వెస్టర్లకు ఒక బలమైన భరోసా ఇచ్చింది. "తెలంగాణలో మీ పెట్టుబడులు అత్యంత సురక్షితం, మీ ఇన్వెస్ట్‌మెంట్‌కు నేనే స్వయంగా కస్టోడియన్‌గా ఉంటాను" అని ముఖ్యమంత్రి గ్లోబల్ సీఈఓలకు వ్యక్తిగత హామీ ఇచ్చారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999